





ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010


Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:218 మంగళవారం ,30-9-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## అమ్మవారికి పట్టు వస్త్రాలు.

# సమర్పించిన ముఖ్యమంత్రి









**ఇంద్రకీలాద్రి,29 సెప్టెంబర్ 2025: (లక్ష్యంన్యూస్)**
దసరా మహోత్సవాల్లో ఎనిమిదో రోజు ఆశ్వయుజ శుద్ధ సప్తమి (మూలానక్షత్రం) సరస్వతిదేవి అలంకరణలో దర్శనమిస్తున్న కనకదుర్గ అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించడానికి దేవస్థానానికి విచ్చేసిన ముఖ్యమంత్రి దంపతులు. ఈ రోజు ఇంద్రకీలాద్రి పై సతీసమేతంగా విచ్చేసి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులిసీఎం చంద్రబాబు-భువనేశ్వరి దంపతులకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, ఎక్సైజ్ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కలెక్టర్ లక్ష్మీశా, నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు, ఈవో శీనా నాయక్, ఆలయ చైర్మన్ బొర్రా రాధకృష్ణ
అమ్మవారి దర్శనం చూసుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేదపండితులు ఆశీర్వాచనం అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించిన సీఎం చంద్రబాబు నాయుడు.
అమ్మవారి దర్శనం అనంతరం మీడియా కేంద్రం వద్ద మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .
మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఇంద్ర కీలాద్రి పై కనకదుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు
చంద్రబాబు, ముఖ్యమంత్రి

- ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను.
- రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలు అందించాలని దుర్గమ్మను కోరుకున్నాను.
- దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి.
- ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి.
- నవరాత్రుల సందర్భంగా ఇప్పటి వరకూ 8 లక్షల మంది దుర్గమ్మ దర్శనం పొందారు.
- ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది ఇప్పటివరకు దుర్మమ్మను దర్శించుకున్నారు.
- భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం.
- పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం.
-ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం.
- ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం.
- దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది.
- ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.
- 2014-19 మధ్య కాలంలోనే దుర్గ గుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం.
- నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో అది అందుబాటులోకి వస్తుంది.
- రూ.27 కోట్లతో నూతన ప్రసాదం తయారీ కేంద్రం మూడు నెలల్లో పూర్తి చేస్తాం.
- రూ.5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం.
- రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి పనులు ఐదు నెలల్లో పూర్తి చేస్తాం.
- 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం.
- ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలుండాలి.
- దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం.
- తిరుమల కొండపై ఉన్నంత స్థలం..ఇంద్రకీలాద్రిపై లేదు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం.
- ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోంది.
- ప్రముఖ దేవాలయాలకు డబ్బులు కొదవ లేదు.

అని ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు

# స్వదేశీ ఉత్పత్తులే కొనాలి

**(న్యూఢిల్లీ,నుంచి):**
అమెరికా సుంకాల వేళ.. స్వదేశీ ఉత్పత్తులే కొనాలని ప్రధాని మరోసారి దేశ ప్రజలకు పిలుపిచ్చారు. గాంధీ జయంతి (అక్టోబరు 2) నాడు ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేయాలని కోరారు. ఇవి దేశీయ ఉత్పత్తులని సగర్వంగా చెబుతూ.. సోషల్ మీడియాలో పోస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. దానికి 'స్థానిక ఉత్పత్తులకే ప్రాధాన్యం (వోకల్ ఫర్ లోకల్)' అనే హాస్టాగ్ జోడించాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి ఈ విజయదశమితో వందేళ్లవుతున్న సందర్భంగా ఆ సంస్థపై ప్రశంసలు కురిపించారు. క్రమశిక్షణ, నిస్వార్థ సేవే సంఘ్ బలమని తెలిపారు. ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన 'మన్ కీ బాత్' 126వ సంచికలో ప్రధాని ప్రసంగించారు. స్వాతంత్ర్యానంతరం ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు వెలవెలబోయిందని.. గత 11 ఏళ్లలో తన పాలనలో దేశమంతా ఖాదీకి ఆకర్షితమవుతోందని తెలిపారు. చేనేత, హస్తకళల రంగాల్లో కూడా గుణాత్మక మార్పులు వస్తున్నాయని చెప్పారు.సంఘ్ అసాధారణ ప్రయాణం..స్వయంగా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అయిన మోదీ.. దసరాకు ఆర్ఎస్ఎస్ ఏర్పాటై నూరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆ సంస్థను శతధా కొనియాడారు. సంఘ్ కార్యకర్తలకు 'దేశమే ఫస్ట్' అని స్పష్టంచేశారు. 'మేధో బానిసత్వం నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు 1925లో విజయదశమినాడు కేశవ్ బలిరాం హెడ్గేవార్ ఆర్ఎసఎసను నెలకొల్పారు. వందేళ్లుగా సంఘ్ జాతి సేవలో అవిశ్రాంతంగా నిమగ్నమైంది' అని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ప్రస్తుత చీఫ్ సర్‌సంఘచాలక్ భాగవత్ నాయకత్వాన్ని ప్రధాని కొనియాడారు.నేవీ అధికారిణులకు ప్రత్యేక ప్రశంస మన్ కీ బాత్ ప్రసంగం సందర్భంగా ప్రధాని భారత నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళా అధికారులతో ప్రత్యేకంగా సంభాషించారు. లెఫ్టినెంట్ కమాండర్లు దిల్‌నా,రూప.. ప్రపంచ ప్రదక్షిణ నిమిత్తం 'నావికా సాగర్ పరిక్రమ'లో పాలుపంచుకోవడం ద్వారా నిజమైన ధైర్యసాహసాలను, మొక్కవోని సంకల్పాన్ని ప్రదర్శించారని కొనియాడారు. ఐఎన్ఎస్‌వీ 'తరిణి' నౌకలో వారి పరిక్రమ యాత్ర గత ఏడాది అక్టోబరు 2న గోవాలోని నేవల్ ఓషన్ సెయిలింగ్ నోడ్ నుంచి ప్రారంభమైంది. నాలుగు ఖండాలు, మూడు మహాసముద్రాలు, మూడు ద్వీపకల్పాలు, ప్రతికూల వాతావరణం, సవాళ్ల నడుమ 50 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఈ ఏడాది మే 29న తిరిగి గోవా కి చేరుకున్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీకి

# నిధులు విడుదల

- **63,50,765 మంది లబ్ధిదారులకు పెన్షన్ ల పంపిణీకి రూ. 2,745.05 కోట్లు విడుదల**
- **కొత్తగా మంజూరైన 10,578 మంది స్పౌజ్ పెన్షన్ ల పంపిణీ**
- **స్పౌజ్ పెన్షన్ ల కోసం అదనంగా రూ. 4.23 కోట్లు విడుదల**

**అమరావతి: 29 సెప్టెంబర్ 2025:(లక్ష్యంన్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ ఒకటవ తేదీన 63,50,765 మంది లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు రూ. 2,745.05 కోట్లు గ్రామ, వార్డు సచివాలయాలకు విడుదల చేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా మంజూరైన 10,578 మంది స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారులకు అక్టోబర్ 1న పెన్షన్ పంపిణీ చేయడానికి రూ. 4.23 కోట్లు కూడా విడుదలచేశామని మంత్రి చెప్పారు. బుధవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో ముఖ్యమంత్రి సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా విజయనగరం జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజపతినగరం నియోజకవర్గంలో పేదల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పాల్గొనడం ఆనందించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైన తర్వాత పెన్షన్ల ద్వారా 45 వేల కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించామని మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పింఛన్ల కోసం రూ. 32,143 కోట్లు బడ్జెట్ కేటాయించగా, ఇందులో ఏప్రిల్ నుంచి అక్టోబర్ 2025 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీకి రూ. 19,111.85 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ కోసం ఏడాదిలో రూ. 10,000 కోట్లకు మించి కేటాయించడం లేదని తెలియజేశారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందించడం తోపాటు వారి జియో-కోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నామని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు వంటి నిరుపేద, నిస్సహాయ వర్గాల కష్టాలను తొలగించడానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ఒక ముఖ్యమైన సంక్షేమ పథకంగా అమలు చేస్తోందని అన్నారు. దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు

## దసరా పండుగకు ముందే

# కానుక ఇచ్చారు..




**అమరావతి: 29 సెప్టెంబర్ 2025: (లక్ష్యంన్యూస్)**
ఆసియా కప్ 2025 ఫైనల్‌లో టీమిండియా విజయం సాధించి, 9వ సారి ఛాంపియన్‌గా నిలవడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అపూర్వ విజయం దేశ ప్రజలందరికీ ముందస్తు దసరా కానుక అని అభివర్ణించారు. భారత జట్టుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు ప్రదర్శించిన అద్భుతమైన ప్రతిభ, నిలకడ ప్రశంసనీయమని కొనియాడారు. జట్టు సమిష్టి కృషి, పట్టుదల, క్రీడాస్ఫూర్తికి ఈ గెలుపు నిదర్శనమని తెలిపారు. ఈ విజయం ప్రతి భారతీయుడి హృదయాన్ని గర్వంతో నింపిందని ఆయన పేర్కొన్నారు.ఆసియా కప్‌లో భారత జట్టుకి ఇది 9వ టైటిల్ కావడం విశేషం. టోర్నమెంట్ ఫైనల్‌లో టీమిండియా ఆధిపత్యం ప్రదర్శించి, టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ గెలుపుతో దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకుంటున్నారు.

## తిలక్ వర్మ ప్రదర్శన

# ప్రశంసనీయం


**తాడేపల్లి: 29 సెప్టెంబర్ 2025: (లక్ష్యంన్యూస్)**



ఆసియా కప్ ఫైనల్ లో అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌అభినందనలు తెలిపారు. పాకిస్తాన్‌పై విజయం దేశం మొత్తాన్ని గర్వపడేలా చేసిందని ప్రశంసలు కురిపించారు. ఎక్స్ వేదికగా వైయస్ జగన్..'ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై అద్వితీయ విజయం సాధించిన మన క్రికెట్ జట్టుకు హృదయపూర్వక అభినందనలు. మీ అసాధారణ నైపుణ్యం, అంకితభావం.. జట్టు కృషి మొత్తం దేశాన్ని గర్వపడేలా చేశాయి. ఫైనల్‌లో కీలక ప్రదర్శన, సీరిస్‌లో అద్భుత ప్రతిభ కనబరించిన తెలుగు స్టార్ ప్లేయర్ తిలక్ వర్మకుప్రత్యేక అభినందనలు. వర్మ ప్రదర్శన నిజంగా ప్రశంసనీయం' అని కొనియాడారు.

# జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ..

**అమరావతి: 29 సెప్టెంబర్ 2025: (లక్ష్యంన్యూస్)**
సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట ఏపీ ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో సిఎం చంద్రబాబు సోమవారం నాడు తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజల్లోకి వెళ్లి, వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.



### థీమ్‌ల వారీగా విస్తృత ప్రచారం

అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు.

# ఎంపీ మిథున్‌రెడ్డి విడుదల



**రాజమండ్రి: 29 సెప్టెంబర్ 2025: (లక్ష్యంన్యూస్)**
వైయస్ఆర్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి జైలు నుంచి విడుదలయ్యారు. మద్యం అక్రమ కేసులో మిథున్‌రెడ్డికి ఏసీబీ కోర్టు సోమవారం (సెప్టెంబర్29న) షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో సోమవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన మిథున్‌రెడ్డికి వైయస్ఆర్‌సీపీ నేతలు, శ్రేణులు భారీ ఎత్తున స్వాగతం పలికాయి అంతకుముందు మిథున్‌రెడ్డి జైలు నుంచి విడుదలపై ఉత్కంఠ నెలకొంది. మద్యం అక్రమ కేసులో మిథున్‌రెడ్డికి ఏసీబీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పత్రాలు సెంట్రల్ జైలు అధికారిక ఈమెయిల్‌కు పంపించింది. అయితే ఎంపీ మిథున్‌రెడ్డి జైలు నుంచి విడుదలకు సంబంధించిన పత్రాలు రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారిక మెయిల్‌కు వెళ్లినా.. మెయిల్‌కు పత్రాలు రాలేదని జైలు అధికారులు తెలిపారు. దీంతో ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ వచ్చినా ఎందుకు విడుదల చేయడం లేదంటూ జైలు అధికారులతో న్యాయవాదులు మాట్లాడారు. మిథున్‌రెడ్డి విడుదలలో జాప్యంపై వైయస్ఆర్‌సీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జైలు అధికారులు ఎంపీ మిథున్‌రెడ్డిని జైలు నుంచి విడుదల చేశారు. విడుదల అనంతరం మిథున్‌రెడ్డికి పార్టీ నేతలు,శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

# రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి ..

- వాతావరణంలో క్లౌడ్ బరస్ట్ లాంటి మార్పులను పచ్చదనంతో అరికట్టవచ్చు
- పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి
- ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎమ్. సుగుణమ్మ

**అమరావతి: 29 సెప్టెంబర్ 2025: (లక్ష్యంన్యూస్)**
ప్రజల బాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయనున్నట్లు గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఎమ్. సుగుణమ్మ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని మురళీ ఫార్ట్యూన్ హోటల్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆ సంస్థ చైర్ పర్సన్ ఎమ్. సుగుణమ్మ మాట్లాడుతూ వాతావరణం లో సంభవిస్తున్న అకాల మార్పులను సరిచేయాలంటే రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లు రెండూ కవలల పిల్లలుగా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారని, వారు కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకుని డైరెక్టర్లందరూ రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరి భాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలని, అప్పుడే వాతావరణం లో సంభవించే అసాధారణ మార్పులను అరికట్టవచ్చున్నారు. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ మార్చేందుకు డైరెక్టర్లందరూ సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రాజధానిని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. స్వచ్ఛమైన గాలి పీల్చుకునే విధంగా గ్రీన్ కవర్ ను పెంచుతామన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఉన్న ఖాళీ భూముల్లో ఉద్యానవనాలు ఏర్పాటుకు ప్రణాళిక కోసం ఈ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వాతావరణంలో క్లౌడ్ బరస్ట్ లాంటి అకాల మార్పుల వల్ల కురుస్తున్న వర్షాలను పచ్చదనంతో అరికట్టవచ్చు అని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చెత్త తొలగించిన ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పచ్చదనాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిందని, ఒకవైపు ఆ చెత్తను తొలగిస్తూనే మరో వైపు రోజువారీ వచ్చే చెత్తను తొలగించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వం పై ఏర్పడిందన్నారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీ తీసుకొస్తున్నామని దీని ద్వారా రీసైక్లింగ్ పార్కులు తీసుకొస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర పార్క్ లు అనే నమూనా రాష్ట్రమంతటా అమలు చేయడానికి ప్రతిపాదించిన ఒక దార్శనిక నమూనా ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ పార్కులు వ్యర్థాలను తగ్గించడం, పునరుత్పాదక శక్తి జీవ వైవిధ్య పరిరక్షణ, ప్రజా భాగస్వామ్యం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని చెప్పారు.



# సంపాదకీయం

## తొక్కిసలాటలు ఎందుకు జరుగుతున్నాయి..

తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవీకే అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం.. దేశవ్యా?ప్తంగా సంచలనం సృష్టించింది. ఇదొక్కటే కాదు దేశవ్యాప్తంగా తరచుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో కుంభమేళా మొదలు ఢిల్లీ రైల్వేస్టేషన్, గోవా, ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. సముద్రం ఉప్పొంగలేదు, అగ్ని కీలలు ఎగసి పడలేదు, గాలివాన బీభత్సం సృష్టించలేదు, ఏ వాహనానికి ప్రమాదం జరగనూ లేదు. కానీ ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే 38 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవికే పార్టీ అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట అంతులేని విషాదం మిగిల్చింది. ఈ ఘటనలో మరో 50 మందికి పైగా గాయాలపాలయ్యారు. మృతుల్లో పిల్లలు కూడా ఉండటం గుండెలను పిండేస్తోంది. అయితే ఇది ఎక్కడో ఒక చోట, ఎప్పుడో ఒకసారి జరిగిన ఘటన కాదు. ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటి దాకా.. దేశవ్యాప్తంగా జరిగిన తొక్కిసలాటల్లో అనేక మంది మృత్యువాతపడ్డారు. వేడుకగా నిర్వహించే కార్యక్రమాలే.. మృత్యుకూపాలుగా మారుతుండటంపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2025 జనవరిలో మహాకుంభ మేళాలో తొక్కిసలాట జరిగింది. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరించడానికి భక్తులు వచ్చిన క్రమంలో తొక్కిసలాట జరిగి 30 మంది మృతిచెందారు. 60 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. ఆ తర్వాత ఫిబ్రవరిలో ఢిల్లీలోని రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో మహిళలు, పిల్లలు సహా 18 మంది చనిపోగా మరో 20 మందికిపైగా గాయపడ్డారు. మేలో గోవాలోని శ్రీ లైరై దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు, జూన్‌లో ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలిచిన సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది గాయపడ్డారు. ఇదే నెల.. పూరి రథయాత్రలో ముగ్గురు చనిపోయారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో 8 మంది పిల్లలతో సహా 38 మంది తొక్కిసలాటకు బలయ్యారు.అప్పటివరకు ఆహ్లాదంగా ఉన్న ప్రదేశాలు.. తొక్కిసలాటతో మృత్యుకూపాలుగా మారుతున్నాయి. దీనికి సాధారణంగా.. క్రౌడ్‌లో ఉండే ప్యానిక్ కారణం అని నిపుణులు చెబుతున్నారు. అయితే ఫోరెన్సిక్ సమీక్షలు, పరిశోధనల వివరాల ప్రకారం తొక్కిసలాటలకు ముఖ్య కారణం.. ప్రమాదకర రీతిలో జన సాంద్రత ఉండటమే అని తెలుస్తోంది. ఒక చదరపు మీటర్ ప్రదేశంలో సాధారణంగా 5-7 మంది ఉండాల్సింది.. అంతకంటే ఎక్కువగా కుక్కినట్లుగా ఉండటం, కాలు కదిపే అవకాశం కూడా లేకపోవడం వల్ల.. తో పరిస్థితి దగజారుతోంది. మనం నీళ్లను చిన్నగా తాకితే ఎలా అలలు ఏర్పడతాయో.. మొత్తం ప్యాక్డ్‌గా ఉన్న జనాన్ని ఎవరైనా చిన్నగా తోసినా.. అది పలు రెట్లు పెరిగి కిందపడిపోతారు. అనంతరం ఇతరులు ప్యానిక్ అవుతూ.. అటు ఇటు పరుగెడుతూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో కింద పడిపోయిన వారు.. మిగతా వాళ్ల కాళ్ల కింద చిక్కుకుపోయి, ఊపిరాడక ప్రాణాలు కోల్పోతారు.రాజకీయ పార్టీల సభలు, సినిమా వేడుకలు, రవాణా ప్రాంతాల్లో ఇలాంటి తొక్కిసలాటలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని సందర్భాల్లో పుకార్లు ప్యానిక్‌ను సృష్టిస్తున్నాయి. అది తొక్కిసలాటలకు దారి తీస్తోంది.క్రౌడ్ కంట్రోల్ విషయంలో నిర్వహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరైన ఎంట్రీ, ఎగ్జిట్ ప్లానింగ్.. కార్యక్రమం జరిగే ప్రదేశంలో లైనింగ్స్, బ్యారికేడ్లు లేకపోవడం తొక్కిసలాటలకు దారితీస్తోంది. ఇక జనం ఎక్కువగా వచ్చే ఈవెంట్లలో క్రౌడ్ మేనేజర్లను మోహరించడం లేదు. కొన్ని సందర్భాల్లో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకునేందుకు వారికి ట్రైనింగ్, అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ వలంటీర్లను నియమించినా.. వారికి ప్రమాదకర జనసాంద్రత గురించి అవగాహన లేక క్రౌడ్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నారు. ఫలితంగా తొక్కిసలాటలకు దారితీస్తోంది.వివిధ కార్యక్రమాల్లో లీడర్లు, పూజలు, దర్శనం అంటూ.. జనాలను ఎక్కువ సమయం వెయిట్ చేయిస్తున్నారు. తాజాగా కరూర్‌లో విజయ్ కోసం కూడా అభిమానులు దాదాపు 6 గంటలు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇలా జరిగినప్పుడు ప్రజల్లో అసహనం పెరుగుతుంది. కుంభమేళా లాంటి ప్రదేశాల్లో సీసీటీవీలు, క్రౌడ్‌ను సూచించే సెన్సార్లు ఏర్పాటు చేసినా.. అవి ఇచ్చిన డేటా ఆధారంగా నిర్ణయం తీసుకోవడంలో నిర్వాహకులు విఫలం అయ్యారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే.. అంబులెన్స్‌లు రావడానికి, జనాలు పారిపోవడానికి సరైన మార్గాలు ఉండటం లేదు.ఇంత మంది ప్రాణాలు తీస్తున్న ఇలాంటి తొక్కిసలాటలను సీరియస్‌గా పరిగణించాలి. అవసరమైతే నిర్వాహకులు పటిష్ట భద్రత చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలి. ఆర్సీబీ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం క్రౌడ్ కంట్రోల్ బిల్ 2025 తీసుకొచ్చింది. రాజకీయ, సినిమా, మతపరమైన కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు.. నిర్వాహకులకు.. వారు తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి వివరించాలి. అంతర్జాతీయంగా అమలులో ఉన్న భద్రత ప్రమాణాలు పాటించేలా చేయాలి. లేదంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాలి. కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రదేశానికి అనుగుణంగా జన సమూహానికి (అంచనాలు కాదు, శాస్త్రీయంగా లెక్కించాలి) అనుమతించాలి. అలాగే ఇండిపెండెంట్ నిపుణులు ధ్రువీకరించిన క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్లను నిర్వాహకులు అధికారులకు ముందే సమర్పించేలా చర్యలు చేపట్టాలి.ఇలాంటి కార్యక్రమాల్లో మన భద్రత కేవలం నిర్వాహకులపై మాత్రమే లేదు. మన గురించి కూడా మనం జాగ్రత్తలు తీసుకోవాలి.ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లాలనుకుంటున్నవారు.. వీలైతే ముందుగా లేదా ఆలస్యంగా వెళ్లాలి.జనం ఎక్కువగా ఉన్నప్పుడు ప్రశాంతంగా ఉండాలి, ఎవరినీ ముందుకు తోయకూడదు.ఈవెంట్లలో బయటకు వెళ్లే దారులు ఎటు వైపు ఉన్నాయో తెలుసుకోవాలి.అనూహ్యంగా తొక్కిసలాటలో చిక్కుకున్నప్పుడు.. చేతులు చెస్ట్‌పై పెట్టుకోవాలి. ఇలా చేస్తే ఊపిరి తీసుకోవచ్చు.ఒకవేళ కింద పడిపోతే.. తల, మెడ కవర్ అయ్యేటట్లు చేతులు అడ్డుపెట్టుకుని ముడుచుకుపోవాలి. వీలైనంత త్వరగా పైకి లేచేందుకు ప్రయత్నించాలి.మతపరమైన కార్యక్రమం అయినా, రాజకీయ ప్రచార సభ అయినా, సినిమా ఈవెంటైనా.. అధిక సంఖ్యలో జనం పాల్గొంటారు. ఇలాంటి భారీ సమావేశాలకు భారత్ ప్రసిద్ధి. అయితే ఇలాంటి కార్యక్రమాల్లో నిర్వహణ లేమితో తొక్కిసలాటలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలా జరగకుండా ఉండాలంటే.. నిర్వాహకులు జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలి. సరైన సౌకర్యాలను ఏర్పాటు చేసి జనం భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. క్రౌడ్ మేనేజర్లకు సరైన శిక్షణ ఇవ్వాలి. ఇక కరూర్ ఘటనను దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు ఒక మేల్కొలుపుగా పరిగణించి పటిష్ట చర్యలు చేపట్టాలి. ప్రభుత్వాలు మెరుగైన చట్టాలను రూపొందించాలి. ఎక్కువమంది ప్రజలు హాజరయ్యే సభలు, కార్యక్రమాలకు.. సరైన ప్లానింగ్ ఉంటేనే అనుమతులు ఇవ్వాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో కరూర్ లాంటి దుర్ఘటనలను నివారించడానికి వీలవుతుంది.

## ప్రవేట్ ఫైనాన్స్ సంస్థ వేధింపులకు దళిత యువకుడు మృతి ?



**గూడూరు లక్ష్యం న్యూస్ సెప్టెంబర్29:-** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇటీవల ప్రవేట్ ఫైనాన్స్ సంస్థలు విచ్చలవిడిగా గ్రామాల్లో అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి పీడించుకు తింటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గూడూరు పట్టణంలోని మాలవ్య నగర్ కేంద్రంగా ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది ఒత్తిళ్లు, వేధింపులకు ఆ సంస్థలో పనిచేసే కలెక్షన్ ఏజెంట్ తిరుపతి జిల్లా డక్కిలి మండలం నరసనాయుడు పల్లి గ్రామంలోని అరుంధతి వాడకు చెందిన ఎలికిచర్ల అనిల్ అనే దళిత యువకుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంధువుల వివరాల మేరకు కలెక్షన్ ఏజెంట్ గా పనిచేస్తున్న అనిల్, ఆ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ కిరణ్, మరి కొంతమంది కలిసి గూడూరు పట్టణంలో అద్దెకు ఉంటున్నారు. అయితే కలెక్షన్ ఏజెంటు గ్రామాల్లో కంపెనీ ఇచ్చిన రుణాలను వసూలు చేసుకుని తిరిగి చెల్లించలేదనే కారణంతో వ్యక్తిగత విషయాలతో పాటు డబ్బులు తినేశాడని ఆరోపణతో ఆ గ్రామానికి వెళ్లి అనిల్ కుటుంబ సభ్యుల అవమానపరిచేలా వేధించారు. అనిల్ ఫైనాన్స్ వేదింపులు జీర్ణించుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అనిల్ ను తిరుపతిలోని ఓ ఆసుపత్రి లో వైద్యం చేయిస్తుండగా సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. జరిగిన సంఘటనపై వారం క్రితం డక్కిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఉన్నంతాధికారులు స్పందించి శోక సముద్రం లో ఉన్న కుటుంబానికి న్యాయం చేయాలనీ కోరుతున్నారు...!

## శ్రీ వెంకటేశ్వర పికిల్ పాయింట్ ప్రారంభించిన విప్, ఎం ఎల్ ఏ తంగిరాల సౌమ్య



కంచికచర్ల టౌన్ శివాలయం రోడ్ నందు కంచికచర్ల మార్కెట్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) మరియు కూటమినేతలతో కలిసి నూతనముగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర పచ్చళ్ళు సెంటర్ ని ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర పచ్చళ్ళు సెంటర్ యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గాంధీ స్కూలు ట్రస్ట్ బోర్డు నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం



**ఏలూరు సెప్టెంబర్ 29(లక్ష్యం) ప్రతినిధి:** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహిస్తున్న శ్రీ గాంధీ ఆంధ్రజాతీయ మహా విద్యాలయం నూతన ట్రస్ట్ బోర్డు కార్యవర్గంతో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణ స్వీకారం చేయించారు. ట్రస్ట్ బోర్డు కాలపరిమితి రెండేళ్లు. బోర్డు చైర్మన్గా జె. అంజి బాబు, పాలకవర్గ సభ్యులుగా కంభంపాటి రామ్మోహన్ రావు, పి. అమ్మాజీ, వై. వెంకటలక్ష్మి, ఎస్. భలే రాముడు, పి. దేవ కుమారి, ఎం.వి.రామ నరసింహ శర్మ, వీ. దేవి భారతి, ఎస్. రాజకుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు ఏఎంసీ చైర్మన్ మా మీద పరిస్థితి పార్థసారథి, మాజీ ఈడ చైర్మన్ ఎంఆర్డి బలరాం, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, గాంధీ స్కూలు పురుగు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వంకినేని భాను ప్రకాష్ పాల్గొని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీకి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కారంపూడిలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం


– డిజిటల్ బుక్ ను ఆవిష్కరించిన పల్నాడు జిల్లా వైసీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జాన్ పాల్ నాయక్, యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లయ్య, మైనారిటీ నాయకులు ఆరిఫ్

**కారంపూడి సెప్టెంబర్ 29 (లక్ష్యం ప్రతినిధి)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన కారంపూడిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ డిజిటల్ బుక్ ను పల్నాడు జిల్లా వైసీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామావత్.జాన్ పాల్ నాయక్, యువజన విభాగం మండల అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్. అబ్దుల్ ఆరిఫ్, మేధావుల సంఘం మండల అధ్యక్షులు బొగ్గవరపు. నాగరాజు, యువజన విభాగం మండల ప్రాథన కార్యదర్శి కొమెర. అంకారావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వలన అక్రమంగా అన్యాయంగా ఇబ్బందులకు గురవుతున్న వారు డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ఐటి విభాగం మండల అధ్యక్షులు బంకా. ఏజ్రా, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు సురే. వెంకటేశ్వర్లు, వైసీపీ మండల కార్యదర్శి దొంత. అంజి, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్ని, ప్రభు కిషోర్, చింతపల్లి ఎంపీటీసీ అచ్యుతరావు, గోగుల. ప్రసాద్, లంజేపల్లి. సంపూర్ణ, భట్టువారిపల్లి సర్పంచ్ ఏరువ.



కాసయ్య, బత్తుల. చిన్న అంజి, చిన్నోడు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 47 మంది కి ముఖ్యమంత్రి సహాయానిది చెక్కులు పంపిణి చేసిన కావాలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.....



**సెప్టెంబర్ 29( లక్ష్యం ప్రతినిధి )** నెల్లూరు జిల్లా లో ని కావాలి నియోజకవర్గం లో వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బమధులు పడుతున్న కావాలి నియోజకవర్గం లోని 639మందికి ఇప్పటి వరకు రూ 5,80,26,131 కోట్లు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావాలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక టి డి పి కార్యాలయంలో 47 మంది లబ్ధిదారులకు రూ 30,50,513 చెక్కులు అందజేశారు. రాష్టంలోనే సి ఎం రిలీఫ్ ఫండ్ పామోని లో కావాలి ప్రధమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారు. మొత్తం 955 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 639 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికీ కూడా త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే తీపారు.

## ఇల్లు లేని నిరుపేదలకు అదిరిపోయే శుభవార్త..

# వారికి మళ్ళీ ఇళ్ళస్థలాలు

**ఏలూరు సెప్టెంబర్ 29(లక్ష్యం) ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏపీ ప్రభుత్వం ఒకవైపు టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తూ లబ్ధిదారులకు అందిస్తూనే, మరోవైపు స్థలాలు ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి కావలసిన సహకారాన్ని అందిస్తోంది. ఇంకోవైపు ఇళ్ల స్థలాలు కూడా లేనివారికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో అయితే మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇల్లు కూడా నిర్మాణం చేయించేందుకు సిద్ధమైంది.

### ఇల్లు లేని నిరుపేదలకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం

ఏపీ సర్కార్ తాజాగా మరోమారు ఇల్లు లేని నిరుపేదలకు శుభవార్త చెప్పింది. శాసనసభ సమావేశాలలో అసెంబ్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఈ విషయాన్ని వెల్లడించారు. గత ప్రభుత్వం ఇచ్చిన లేఔట్లలో చాలా ఇళ్లస్థలాలు ఖాళీగా ఉన్నాయని, సెంటు, సెంటున్నర స్థలంలో చాలామంది ఇళ్ల నిర్మాణం చేపట్టలేదని, ఇక అటువంటి వారితో మాట్లాడి త్వరలో వారికి కొత్త ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని మంత్రి శుభవార్త చెప్పారు.గత ప్రభుత్వం ఇచ్చిన చోట ఇళ్ళు కట్టుకోవటానికి నిరుపేదలు అనాసక్తిదనిన్న శాసనసభలో మాట్లాడిన ఆయన పట్టణాలలో ఉన్న వారికి రెండు సెంట్లు స్థలాన్ని, గ్రామాల్లో ఉన్న వారికి



మూడు సెంట్ల స్థలాన్ని కేటాయిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం పట్టణాలకు దూరంగా స్థలాలను కేటాయించిందని, దీంతో చాలామంది అక్కడికి వెళ్లి ఇళ్ళు కట్టుకోవడానికి ఆసక్తి చూపించలేదు అన్నారు.

### ఆ విషయంలో కేంద్రాన్ని ఒప్పించిన సీఎం చంద్రబాబు

గత వైసిపి ప్రభుత్వం ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద మంజూరైన నాలుగు లక్షల ఇళ్లను రద్దు చేసిందని, లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లకు నిధులు మంజూరు చేయలేదని కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 పథకం గడువు ముగిసినప్పటికీ, 2026 మార్చినాటికి ఇళ్లను పూర్తి చేయడానికి కేంద్రాన్ని ఒప్పించి నిరుపేదలకు ప్రయోజనాన్ని చేకూరుస్తుందని మంత్రి తెలిపారు.ఆ స్థలాలను రద్దు చేసి మళ్ళీ స్థలాల కేటాయింపుకు విజ్ఞప్తి గత ప్రభుత్వంలో పట్టణాలకు దూరంగా ఇచ్చిన స్థలాలను రద్దుచేసి, దగ్గర స్థలాలను కేటాయించాలని పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే విజ్ఞప్తి చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్లకోసం అధిక ధరలకు భూములను కొన్నారని, దీనిపైన విచారణ జరిపి తప్పు చేసినవారిని జైలుకు పంపాలని కూడా డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇతరుల ఆధార్ నెంబర్లతో ఇళ్లను మంజూరు చేయించుకున్న బోగస్ లబ్ధిదారులు కూడా ఉన్నారని కడప ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు.

### నిరుపేదలకు ఇల్లు ఉండేలా ప్రభుత్వ చొరవ ఉందన్న మంత్రి

నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని వారందరికీ న్యాయం చేయాలని ఆమె శాసనసభ వేదికగా కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు, ఇళ్ల సమస్యలకు సంబంధించిన అనేక విషయాలను చర్చించి, వాటిపైన వివరణ ఇచ్చిన మంత్రి రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండేలా తమ ప్రభుత్వం చొరవ చూపుతోందని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు అందరూ ఉపయోగించుకోవాలి

**తెనాలి సెప్టెంబర్29(లక్ష్యంన్యూస్)** మండలంలోని సంగం జాగర్లమూడి గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన స్వస్థ నారి సశక్తి పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగం జాగర్లమూడి గ్రామ సర్పంచ్ పాలడుగు జయ నాగలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన స్వస్థ నారి సశక్తి పరివార్ ఉచిత వైద్య శిబిరాలలో అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి మందులు కూడా ఇస్తున్నారని, గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలనిఅన్నారు. వైద్యాధికారి డాక్టర్ అనీఫ్ మాట్లాడుతూ ఈరోజు 8 విభాగాలకు సంబంధించిన, గైనకాలజిస్ట్ ,పీడియాట్రిషన్, జనరల్ ఫిజీషియన్, డెంటల్, సైక్రియాటిక్ , కంటికి,ఆయుష్ మరియు క్షయ వ్యాధికి సంబంధించిన విభాగాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్క మహిళ ఎవరికీ సంబంధించిన వ్యాధిని బట్టి ఆయా డాక్టర్ సందర్శించి ఉచిత వైద్య సేవలు పొందాలని తెలియజేసారు. టీబి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటు వ్యాధి అని ఒకరి నుండి మరొకరికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని క్షయ వ్యాధి వస్తే రెండు వారాలకు మించి దగ్గు,జ్వరము వస్తుందని బరువు తగ్గిపోవటం ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయని ఈ లక్షణాలలో ఏ ఒక్కటి అయినా ఎవరికైనా ఉన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవాలని తెలియజేసారు.అనంతరం క్షయ వ్యాధికి



సంబంధించిన పత్రికను సర్పంచ్, అన్ని విభాగాల వైద్యాధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించినారు.

## శ్రీ దత్త సాయి సన్నిధిలోసరస్వతి అమ్మవారి పూజు

### - విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ



**చిలకలూరిపేట సెప్టెంబర్ 29 లక్ష్యం న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రం సందర్భంగా ఉదయం 10 గంటలకు విద్యార్థులచే ప్రత్యేక పూజ, కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం లీలావతి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ లావు సుష్మా ఆర్థిక సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉచితంగా పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సరస్వతీదేవి అమ్మవారి స్తోత్ర పారాయణ చేశారు. ట్రస్టు నిర్వాహకులు పూసపాటి బాలాజీ మాట్లాడుతూ గత 11 సంవత్సరములుగా మూలా నక్షత్రం సందర్భంగా విద్యార్థులకు ఉచిత పుస్తకములు పెన్నులు పంపిణీ చేస్తున్నామని అమ్మవారి పూజ నిర్వహించి న వస్తు సామాగ్రి విద్యార్థులకు సమర్పించడం వల్ల వారికి విద్యా ఆటంకాలు తొలగి బాలారిష్ట దోషాలు తోలుగుతాయని తెలియజేశారు, అంతేగాకుండా సద్గురు సన్నిధిలో అమ్మవారి శక్తి మరింత వృద్ధి చెంది అనుగ్రహం కలుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా భక్తులతో పాటు ఆర్యవైశ్య ప్రముఖులు అయినవోలు హనుమంతరావు పాల్గొన్నారు

# నరసరావుపేట మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం వద్ద నిరసన

**నరసరావుపేట సెప్టెంబర్ 29 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఎ పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి ఐ టి యు) రాష్ట్ర కమిటీ వారు అధ్యక్షులు కె. నాగభూషణ, ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు అనంతపురం ఇంజనీరింగ్ కార్మికుడి పట్ల ఋ అధికారుల వేధింపులు ఆపాలని అతనిపై పెట్టిన అక్రమ కేసులను తొలగించి విధుల్లో కొనసాగించాలని, గుంటూరు నగరంలో పారిశుధ్య కార్మికురాలి పట్ల అసభ్యంగా నిర్మించిన కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలని అధికారుల రాజకీయ నాయకుల వేధింపులకు నిరసనగా నరసరావుపేట మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు ఉదయం మచ్చర్ పాయింట్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ మున్సిపల్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు సిలార్ మసూద్ మాట్లాడుతూ ఇటీవల అనంతపురం మరియు గుంటూరు నగరంలో జరిగిన ఘటనలు మొత్తం మున్సిపల్ కార్మికులను ఆందోళనకు గురి అవుతున్నారు. అనంతపురం నగరం లో మన సంఘం లో ఇంజనీరింగ్ విభాగంలో వాటర్ సెక్షన్ లో పనిచేస్తున్న కామ్రేడ్ గౌరీ శంకర్ పై అధికారులు అక్రమ కేసు పేటి ఉద్యోగాల నుండి తొలగించాలని ఫైల్ రెడీ చేసి పోలీస్ కేసు పెట్టేందుకు కుట్రపూరితంగా వ్యవహరించారు. ఈ కుట్రలను నిరసిస్తూ అనంతపురంలో మన సంఘం





ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికురాలు పద్మ పై జనసేన కార్పొరేటర్ దాడి చేయడమే కాక నీచంగా మాట్లాడట, సభ్య సమాజం సిగ్గుపడేలాగా వ్యవహరించాడు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి మున్సిపల్ కార్మికులు రాజకీయ వేదింపులకు అధికారుల బెదిరింపులకు గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతాధికారుడు చొరవచేసి ఈ విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. మునిసిపాలిటీల పరిధి అవసరాలు పెరిగినా కానీ కార్మికులను పెంచకుండా ప్రస్తుతం పని చేయించు ఉన్న కార్మికులపై కార్మికుల పైనే పని భారం వేసి వేధింపులకు గురి చేస్తూ కాలం వెళ్ళ తీస్తున్నారే తప్ప కార్మికులను పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికుల ఖాతాల్లో నుంచి పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు కట్ అవుతున్నా కానీ ఈఎస్ఐ సౌకర్యానికి మరియు పిఎఫ్ లబ్ధి పొందడానికి తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తున్నాయి అధికారులు చొరవ చేసి ఈ సమస్యను పరిష్కారానికి కృషి చేయాలని కార్మికుల పట్ల వేధింపులు ఆపకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, సామ్రాజ్యం, ఖశిం, నాగయ్య, కోటేశ్వరరావు,వెంకట్రావు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనం కోసం మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి

## - వరల్డ్ హార్ట్ డే సమావేశంలో ప్రసంగించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట సెప్టెంబర్ 29 (లక్ష్యం న్యూస్)::**
ఆరోగ్యకరమైన జీవనం కోసం మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. సోమవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో



సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ హృదయ సంబంధిత వ్యాధుల గురించి వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా హృదయ సంబంధిత వ్యాధులు (సీవీడీలు) ప్రతి సంవత్సరం 17 మిలియన్ మంది మరణాలకు కారణమవుతున్నాయని అన్నారు., ఇది మొత్తం మరణాల్లో 32శాతం కు సమానంగా ఉన్నాయని అన్నారు. 2025 నాటికి భారతదేశంలో హైపర్ టెన్షన్ 214 మిలియన్ మందిని ప్రభావితం చేస్తుంది, మరియు డయాబెటిస్ 70 మిలియన్ కేసులకు చేరుకుంటుందని అన్నారు. ఈ వ్యాధుల నివారణకు ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, ధూమపానం మానడం, ఒత్తిడి నిర్వహణ వంటి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు హృదయ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో హార్ట్ డే గురించి చైతన్యం కల్పించారు.

## నరసరావుపేటలో సీఎం సహాయ నిధి

# కింద 17 మందికి రూ.18.98 లక్షల చెక్కుల పంపిణీ

## - పంపిణీ చేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ





**నరసరావుపేట సెప్టెంబర్ 29 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద 17 మంది లబ్ధిదారులకు రూ.18,98,418 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 16 నెలల్లో నరసరావుపేట నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. వైద్య ఖర్చులు భరించలేని అనేక మంది పేదలకు ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో శానిటేషన్ డ్రైవ్

## - శానిటేషన్ సిబ్బందితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ


**నరసరావుపేట సెప్టెంబర్ 29 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట పట్టణంలోని 12వ వార్డు షాలెంనగర్‌లో మున్సిపాలిటీ సిబ్బంది మరియు శానిటేషన్ వర్కర్లు స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శానిటేషన్ డ్రైవ్‌లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాకారం చేసే దిశగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శానిటేషన్ సిబ్బందితో కలిసి షాలెంనగర్ పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు, మరియు బహిరంగ ప్రదేశాలలో చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా మార్చడంలో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. మన పట్టణాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడానికి





మనమంతా కలిసి పనిచేయాలి. శానిటేషన్ వర్కర్లు చేస్తున్న కృషిని గౌరవించాలి" అని అన్నారు.మున్సిపాలిటీ సిబ్బంది మరియు శానిటేషన్ వర్కర్లు ఈ కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ డ్రైవ్‌ను సమర్థించారు మరియు కొందరు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా షాలెంనగర్ ప్రాంతం పరిశుభ్రంగా మారడమే కాకుండా, స్థానికుల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడంలోనూ విజయవంతమైంది. ఈ శానిటేషన్ డ్రైవ్ నరసరావుపేట పట్టణంలో స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను మరింత బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని, ప్రజల సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.

# జిఎస్టితో నిత్యవసర సరుకుల ధరలు తగ్గాయి



**గుంటూరు సెప్టెంబర్ 29 లక్ష్యం ప్రతినిధి**
కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసిన జిఎస్టి తో నిత్యవసర సరుకులు ధరలు తగ్గి, పేద ,మధ్యతరగతి వర్గాలకు భారీ ఊరట లభించిందని నగర అదనపు కమిషనర్ ఓబులేసు అన్నారు .తగ్గించిన జిఎస్టి స్లాబులపై మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో సచివాలయ కార్యదర్శి లు,డివిజన్ల సానిటరీ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బందితో సమావేశం జరిగింది. జీఎస్టీ స్లాబులను అవగాహన కల్పిస్తూ రూపొందించిన పోస్టర్లను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన జిఎస్టి స్లాబ్ సవరణలు పేదలకు. మధ్యతరగతి వర్గాలకు వరమన్నారు. పాలు గోధుమలు బియ్యం వంటి వాటిపై పన్నులు ఎత్తివేసారని ఇదే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని ,అధికారులకు ఆయన సూచించారు .అలాగే మరికొన్ని విలాస వస్తువులు, ఫోన్లు ,బైకులు వంటి వాటిపై జిఎస్టిని గణనీయంగా తగ్గించడంతో, మధ్యతరగతి వర్గాలకు ప్రయోజనం దక్కిందని ఓబులేసు వివరించారు

# సరస్వతి దేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్న



## నందిగామ మున్సిపల్ చైర్పర్సన్

నందిగామ పట్టణం : దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నందిగామ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ చక్ర మందిరము నందు ఈరోజు అలంకారమైన సరస్వతి దేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి

# 30 మంది అంగన్వాడీ వర్కర్లకు నియమక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణరెడ్డి



**కావాలి. సెప్టెంబర్ 29 ( లక్ష్యం ప్రతినిధి )**
నెల్లూరు జిల్లా కావాలి నియోజకవర్గం లోనే అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ పోస్ట్ లు నియామతులైన 30 మందికి సోమవారం స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సి డి పి ఓ సౌజన్య తో కలిసి నియామక పత్రాలు అందజేశారు. కావాలి నియోజకవర్గం లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, అయ్యాలు పోస్టు భర్తీ కావడంతో వారికీ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. విధుల్లో చేరుతున్న అంగన్వాడీ అయ్యాలు, కార్యకర్తలు పిల్లలు పట్ల కష్టంతో కాకుండా విధులు వీర్వహించాలన్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించే మొదటి ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లే అన్నారు.

# చిరుద్యోగి సేవ సమాజానికి ఆదర్శం




**గుంటూరు సెప్టెంబర్ 29 లక్ష్యం ప్రతినిధి**
ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంతలో తోటి వారికి సాయి మందించాలని గుంటూరు టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పారంఅనిత కోరారు.సోమవారం కొరిటపాడు హనుమయ్య నగర్ డొంకలో స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ జరిగింది. ట్రస్ట్ అధ్యక్షులు జొన్నలగడ్డ రామ్మోహన్రావు ,కార్యదర్శి సుజాత, వ్యవస్థాపకులు మారుతమ్మ ,ఏపు రత్నకుమారి ఆధ్వర్యంలో దసరా సందర్భంగా పేదలకు చీరల పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా టిడిపి అధికార ప్రతినిధి అనిత హాజరయ్యారు. రామ్మోహన్ రావు తో కలిసి పేదలకు ముఖ్యంగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా అనిత మాట్లాడారు.రామ మోహన్ రావు చిన్న ఉద్యోగం చేస్తూ ఉన్నంతలోనే వృద్ధులకు సాయం అందించడం సమాజానికి ఆదర్శప్రాయం అన్నారు

# ప్రజల ప్రాణాలతో చెలగాట మాడవద్దు




**గుంటూరు సెప్టెంబర్ 29 లక్ష్యం ప్రతినిధి**
పర్యటనలు, పరామర్శలు మాని ప్రజా ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, నగర కార్యదర్శి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారం వద్ద బయటాయించి ధర్నా సాగించారు. మున్సిపల్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు .ఈ సందర్భంగా మాల్యాద్రి ,అరుణ్ మాట్లాడారు .నగరంలో కలరా, డయేరియా, విషజ్వరాలు ప్రబలి ప్రజలు అల్లాడుతున్న ,నగర పాలకులు మాత్రం మొద్దు నిద్ర పోతున్నారు అన్నారు. దోమలు విజృంభిస్తున్నాయని ,కనీసం ఫాగింగ్ కరువైందని, కాలువలు, డ్రైన్లు, ఇళ్ల వద్ద పిచికారి లేదని, బ్లీచింగ్ చల్లడం మానేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాదిమంది ఆసుపత్రుల్లో అల్లాడుతున్నరని ,ఇళ్ల వద్ద మరికొందరు అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఇప్పటికైనా మున్సిపల్ అధికార యంత్రాంగం మేలుకొని ,అంటువ్యాధులను నియంత్రించాలని మాల్యాద్రి ,అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)

# మండల, డివిజనల్,మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

**ఏలూరు సెప్టెంబర్ 29(లక్ష్యం) ప్రతినిధి:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చెరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) సేవలను సోమవారం 29.9. 2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వాహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి తెలిపారు. అదే విధంగా జిల్లా స్థాయిలో కలెక్టర్ రేట్ గోదావరి సమావేశం మందిరంలో సెప్టెంబర్ 29వ తేదీ సోమవారం ఉదయం 10. గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీ కరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. దీని



ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే,ఇంటి నుంచే ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్ సైట్ :https://meekosam.ap.gov in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100( డబల్ వన్ డబల్ జీరో ) టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రి సెల్వి కోరారు.

# ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన

### కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు..

బాలకృష్ణ గురించి మాట్లాడే స్థాయి నీది కాదు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్. బసవ తారకం క్యాన్సర్ హస్పిటల్ ద్వారా వేలాది మంది బాధితులకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేయిస్తూ ఎన్నో వేల మందికి ప్రాణం పోస్తున్నారు బాలకృష్ణ.. వరుసగా 3 సార్లు హిందూపురం నుండి గెలిచిన చరిత్ర బాలకృష్ణ గారిది.. అసలు రాష్ట్రంలో వైకాపా ఓడిపోతే మొదట రాజీనామా చేస్తానన్న నువ్వు ముందు మాట మీద నిలబడి రాజీనామా చేసి మాట్లాడు.వైకాపా హయంలో అసెంబ్లీ లో మంత్రులు లకార భాషతో మాట్లాడినపుడు వాళు ్ళ ఏం తాగి వచ్చారని ఆ రోజు అడగలేకపోయావు ఏంటి?? సూపర్ సిక్స్ హామీలు అమలుతో మీ గుండెల్లో గుబులు మొదలయ్యింది.మెడికల్ కాలేజీల గురించి అసలు మాట్లాడే నైతిక హక్కు మీకు ఉందా??? సిగ్గు లేకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి బటన్ నొక్కుడు పేరుతో వేలకోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారు ..నందిగామ నియోజకవర్గాన్ని అడ్డగోలుగా దోచుకుని ఇవాళ గురుగింజ కబుర్లు చెప్తున్న అరుణ్ కుమార్ నోరు అదుపులో పెట్టుకోక పోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం



# కారంపూడి లో జీఎస్టీ తగ్గింపు పై

## అధికారులు అవగాహన శూన్యం

**- అధిక రేట్లకు విక్రయిస్తున్న వ్యాపారస్తులు**

**- కారంపూడి మండలానికి వర్తించని జీఎస్టీ తగ్గింపు**

**కారంపూడి సెప్టెంబర్ 29 (లక్ష్యం ప్రతినిధి)** ఇటీవల కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలు వస్తువులను అధికరేట్లకు కొనే భారం తగ్గించేందుకు జీఎస్టీ తగ్గించిన విషయం అందరికి తెలిసిందే. ఇప్పటికే జిల్లాలో




ఉన్నతాధికారులు మండలం, గ్రామాలలో జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పించాలని పలుమార్లు సూచనలు జారీ చేసినప్పటికీ.. కారంపూడి మండలంలో మాత్రం అవగాహన కల్పించడంలో అధికారులు శూన్యం.. దీంతో వ్యాపారస్తులు ఎప్పటి లాగానే అధిక ధరలతో వస్తువులు విక్రయాలు చేస్తూ .. సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. జీఎస్టీ తగ్గించినా కూడా.. అధిక రేటుతో కారంపూడి మండలం లో అమ్మడంతో మండల ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. దీనికి కారణం మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యమే అని చెప్పుకోవచ్చు అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు తెలియజేయాలని సామాన్య ప్రజలు డిమాండ్ చేశారు. ప్రతి షాపు బయట తగ్గిన నిత్యావసర సరుకులు పట్టికను ఏర్పాటు చేయాలని కోరారు.

# కొల్లి శారద మార్కెట్ పాటదారులకు ఊరట



**గుంటూరు సెప్టెంబర్ 29 లక్ష్యం ప్రతినిధి** నగరంలో నీ అన్నపూర్ణ కూరగాయల మార్కెట్ ను వచ్చే నెల 10న సీజ్ చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు కొల్లి శారద హెూల్ సేల్ మార్కెట్ సంఘం నేతలు కాకుమాను పున్నారావు, దుర్గాప్రసాద్ వెల్లడించారు. సోమవారం బస్టాండ్ సమీపంలోని మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ నాయకులు భాష, శ్రీనివాస్ రావు తదితరులతో కలిసి మాట్లాడారు. ఇటీవల తాము కొల్లి శారద మార్కెట్ వేలం పాటల్లో పాల్గొని షాపులు దక్కించుకున్నామన్నారు. అయితే పాత షాపుదారులు బైబస్ రోడ్డులోని అన్నపూర్ణ కాంప్లెక్స్ లో అక్రమంగా కూరగాయల వ్యాపారం సాగిచ్చి తమకు తీరని నష్టం కలిగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో తమకు హైకోర్టు ఉత్పరువులు ఊరట కల్పించాయని ,మేయర్ కమిషనర్ ఆ కాంప్లెక్స్ ను సీజ్ చేసేందుకు హామీ ఇచ్చారని పున్నారావు, దుర్గాప్రసాద్ హర్షం ప్రకటించారు. ప్రజలు రైతులు కూడా యధావిధిగా అధికారికంగా జరిగే తమ కొల్లి శారద మార్కెట్ లోనే క్రయవిక్రయాలు సాగించుకోవాలని పిలుపునిచ్చారు.

# అమ్మవారికి సరస్వతి అలంకరణ..



**తాడికొండ,సెప్టెంబర్29(లక్ష్యం)** మండల కేంద్రమైన తాడికొండ శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం వారి భవాని క్షేత్రము తాడికొండ శివారు బడేపురం కొండ దిగువన గల క్షేత్రము నందు కొలువై యున్న శ్రీ విజయ భవాని అమ్మవారికి జరుగుతున్న దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారికి సరస్వతి అలంకరణ జరిగింది. ఈ సందర్భంగా శర్వాణి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ,శ్రీ సరస్వతి అమ్మవారికి పంచామృత అభిషేకము,విశేష ద్రవ్య ఫల పుష్పాభిషేకాలు జరిగాయి. అనంతరం అమ్మవారిని సరస్వతిగా అలంకరణ నిర్వహించి భక్తులు విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పుష్పార్చన, గాజులతో అర్చన కార్యక్రమాలు,శ్రీ సరస్వతి వ్రతం,సరస్వతి హెూమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో శర్వాణి పబ్లికేషన్స్ అధినేత కొల్లిపర నాగ కోటేశ్వర శర్మ ధర్మపత్ని సుగుణ,తాడికొండ భవాని పీఠ ప్రత్యేక సలహాదారురాలు శ్రీమతి మల్లిక కిషోర్,కోశాధికారి సుభాషిణి దినేష్, ప్రధాన కార్యదర్శి శర్వాణి బాలాజీ శర్మ, వేద పండితులు బాలాజీ శర్మ,పుర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాగ్దేవి మాస పత్రికకు సంబంధించిన రిపోర్టర్ అద్దంకి చెందిన కైరకొండ సాయికుమార్ ధర్మపత్ని సంధ్యల దాతృత్వంతో పిల్లలకు పుస్తక,పెన్నులు పంపిణీ జరిగింది. అలాగే ఈ సరస్వతి వ్రతాన్ని పురస్కరించుకొని సరస్వతి రక్ష, సరస్వతి కుంకుమ, సరస్వతి ప్రత్యేక ప్రసాదం పిల్లలకి భక్తులకి అందించబడింది.



### ప్రైవేట్ వాహనాలతో

# రహదారి ఆక్రమణ!

**- ఏకంగా రోడ్డుపైనే నిలిపి ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్న వైనం**

**- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**మంగళగిరి సెప్టెంబర్ 29 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోవటానికి ప్రైవేట్ వాహనాలతో రహదారిని ఆక్రమించడం ప్రధాన కారణంగా తెలుస్తోంది. పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ వద్ద గౌతమ బుద్ధ రోడ్డుపై మధ్యలో ఆటోలను నిలుపుదల చేసి ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్నారు. పర్యవేక్షించి నియంత్రించాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్రకు పరిమితం అయ్యారనే విమర్శలు లేకపోలేదు. ఆల్ఫా హెూటల్ సెంటర్ వద్ద పలు ప్రైవేట్ వాహనాలను ఏకంగా రహదారికి అడ్డుగా నిలుపుతున్నారు. ఫలితంగా కాలి నడకన రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఇటువంటి వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసే ప్రక్రియ తూతూ మంత్రంగా నిర్వహించి, ఆ తర్వాత మౌనం వహించడం సమస్యను తీవ్రతరం చేస్తోంది.

**ప్రత్యేక వాహనం తో సమస్యకు అడ్డుకట్ట!**

ప్రైవేట్ వాహనాలతో రహదారిని ఆక్రమించి ట్రాఫిక్ సమస్య సృష్టించే వారిపై చర్యలు తీసుకోకపోతే సమస్య నానాటికి పెరిగిపోయే పరిస్థితి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. రోడ్డుకు అడ్డుగా ఉన్న వాహనాలను ప్రత్యేక వాహనంలో ఎక్కించి, స్టేషన్ కు తరలించి ఆయా వాహన చోదకులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చేవారు. సమస్య పరిష్కార చర్యల్లో భాగంగా ప్రత్యేక ప్రణాళికల రూపొందించి అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వైసీపీ నేత కోమటి కోటేశ్వరరావు అరెస్ట్...!!



ఎమ్మెల్యే వసంత పై, హిందూ పూరం ఎమ్మెల్యే బాలకృష్ణ పై అనుచిత వాఖ్యలు...!!

సోషల్ మీడియా వేదికగా తన వాఖ్యలను పోస్ట్ చేయడం తో అదుపులోకి తీసుకున్న మైలవరం పోలీసులు...!!

మైలవరం నియోజకవర్గ వైసీపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న కోమటి కోటేశ్వరరావు...!!

# అర్జీదారులతో కిటకిటలాడిన కలెక్టరేట్ ,ఎస్పీ గ్రీవెన్స్ డే



**గుంటూరు సెప్టెంబర్ 29 లక్ష్యం ప్రతినిధి**

జిల్లా కలెక్టరేట్ ,ఎస్పీ కార్యాలయాల్లో ఈరోజు ప్రజా సమస్యలు ఆలకించారు. కలెక్టర్ ఆన్స రియా ,ఎస్పీ వకుల్ జిందాల్ స్వయంగా బాధితుల వినతులను స్వీకరించారు .ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం గ్రీవెన్స్ డే సాగింది. జిల్లా నలుమూలల నుండి బాధితులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. గ్రామ. మండల స్థాయిలో తమ సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తమ గోడును ఆలకించి పరిష్కరించాలని అభ్యర్థించారు. సంగడిగుంట స్థానికులు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారు. తమ ప్రాంతంలోని పీకల వాగు పొంగిపొర్లుతుందని,, దోమల విజృంభిస్తున్నాయని, పాములు స్వైర విహారం చేస్తున్నాయని ,తక్షణమే తమను కాపాడాలని ఆ దిశగా నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించాలని కోరారు. అలాగే జిల్లా రైతు సంఘం ,జిల్లా కలెక్టర్ ను కలిసింది. గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం తమ భూములను సేకరిస్తున్నారని, అయితే తమకు ఇచ్చే పరిహారం తక్కువగా ఉందని, కోట్లాది రూపాయల విలువచేసే భూములను తక్కువ రేటుకు కొనుగోలు చేస్తే సహించబోమని ప్రకటించారు. అలాగే వివిధ వ్యక్తిగత భూ సంబంధమైన సమస్యలను పలువురు విన్నవించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పలువురు ఎస్పీకి వినతులు అందించారు. తమ తమ కేసుల్లో జరిగిన అన్యాయాన్ని వివరించార. న్యాయం చేయాలని ఎస్పీ జిందాల్ ,ఏ ఎస్ పి ,డి ఎస్ పి లను అభ్యర్థించారు.



మంగళగిరి రూరల్ కాజ చినకాకాని వద్ద జాతీయ రహదారిపై యువకుడు బైక్ స్టంట్లు

## అప్పన వీడు అభయాంజనేయ స్వామి వారి ఆలయం

### నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం




**దెందులూరు, సెప్టెంబర్ 29 :(లక్ష్యం న్యూస్)**
పెదపాడు మండలం అప్పన్నవీడు లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతన చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు సహా కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఎంతో ప్రఖ్యాతిగాంచిన అప్పన్న వీడు లోని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు మరింత కృషి చేయాలని భక్తులకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని, మరో ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ని నూతన ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను తీర్థప్రసాదాలను అందించారు.

### మూల నక్షత్రం సందర్భంగా

## విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ




**తెనాలి సెప్టెంబరు29(లక్ష్యం న్యూస్)**
మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని స్థానిక షరాఫ్ బజార్లోని శ్రీ సువర్చల సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో సోమవారం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీచేశారు.దసరా మహోత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ సువర్చల అమ్మవారికి ప్రత్యేక అలంకారములు చేసి విశేష పూజలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు ,పెనులు పంపిణీ చేశారు. కార్యక్రమ ప్రాధాన్యతను ఆలయ ఈవో హరి ప్రసాద్, అర్చకులు ఆర్.వి. కిరణ్ లు వివరించారు. ఆలయ వంశ పారం పర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాస మూర్తి సరస్వతి దేవి అలంకరించిన అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి విద్యార్థులు చేత అమ్మవారి శ్లోకాన్ని చెప్పించారు. పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం సభ్యులు అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో శ్రీ వికాస్ శ్రీనివాస ట్రస్టు సభ్యులు గుడివాడ బాలకృష్ణ ,జంజం రామారావు, మూర్తి వెంకటేశ్వరరావు, మడుపల్లి చంద్రశేఖర్, జి సోమశేఖర్, రొంపిచర్ల సురేష్, సంకీర్తన బృందం సభ్యులు, మహిళా భక్తులు,విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు.


## పేద,మధ్యతరగతి వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ద్వారా సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం.



**కారంపూడి సెప్టెంబర్ 29 (లక్ష్యం ప్రతినిధి)**
దేశంలో దసరా పండుగ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు తాము ఉపయోగించే నిత్యవసర సరుకులు, మరియు కొన్ని వస్తువుల పైన జీరో జీఎస్టీని, కొన్ని వస్తువులు, వాహనాలు ఇతర వాటిపైన, ఆయా వస్తువులను బట్టి ఐదు పర్సెంట్, 12% జీఎస్టీ ని ప్రవేశ పెట్టడంతో పేద మధ్యతరగతి ప్రజలకు వారు ఉపయోగించే సరుకుల పైన, వస్తువుల పైన జిఎస్టి పన్నులు ఎలా తగ్గినది కారంపూడి మండలంలోని గ్రామ కార్యదర్శులు, అధికారులు గ్రామాలలోని ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా తెలియజేస్తున్నారు. జీఎస్టీ పన్నులపై అవగాహన లేని వారిని వ్యాపారస్తులు దోచుకోవటం వారి నైజం. ఏవైనా సరుకులకు రేట్లు పెరగగానే దానికి రెండు రెట్లు పెంచుకునే వ్యాపారస్తులు రేట్లు తగ్గినప్పుడు మాత్రం తగ్గించకుండా తమ దోపిడిని కొనసాగిస్తూనే ఉన్నారు. చిల్లర సరుకులకు కొన్నింటికి అసలు జీఎస్టీ లేకుండా జీరో పర్సెంట్ గా కేంద్ర ప్రభుత్వం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో గ్రామ పంచాయతీల కార్యదర్శులు, అధికారులు గ్రామాల వెంట తిరుగుతూ ప్రజలను అవగాహన సదస్సుల ద్వారా చైతన్యవంతులను చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ రాయితీని వ్యాపారస్తులు ఎంతవరకు పన్నులను తగ్గించి ప్రజలను దోచుకు తినకుండా ఉంటారో వేచి చూడవలసింది.

## వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థాన

### దసరా ఉత్సవాలలో కన్నా




దసరా నవరాత్రుల ఉత్సవాలలో కన్నా..

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 29(లక్ష్యం న్యూస్):** సత్తెనపల్లి పట్టణం మెయిన్ రోడ్ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవస్థానం నందు దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

### సేవా పక్వాడ్ పక్షోత్సవాలలో భాగంగా

# 6వ వార్డ్ లో మొక్కలు నాటిన బిజెపి నాయకులు





**చిలకలూరిపేట సెప్టెంబర్ 29 లక్ష్యంన్యూస్**
నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా నిర్వస్తున్న సేవా పక్వాడ్ పక్షోత్సవాలలో భాగంగా పట్టణంలోని 6వ వార్డు లో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి,వార్డ్ అధ్యక్షులు ఆదిమూలం భ్రమరాంబ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి పాల్గొని మొక్కలు నాటి అనంతరంవారు మాట్లాడుతూమొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ, ఆహార భద్రత, ఆర్థిక అభివృద్ధి, మరియు మానవ ఆరోగ్యానికి అత్యవసరం. మొక్కలు వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయి, గ్లోబల్ వార్మింగ్‌ను ఎదుర్కొంటాయి, మరియు భూమిపై పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడంలో సహాయపడతాయి. వ్యవసాయంలో, మొక్కల పెంపకం వ్యాధి నిరోధకత, దిగుబడి, మరియు వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది. ఔషధ మొక్కల పెంపకం పెరిగిన డిమాండ్‌ను తీరుస్తుంది, మరియు పండ్ల చెట్ల పెంపకం పచ్చదనాన్ని, ఆదాయాన్ని పెంచుతుంది. చెట్లు గాలి నుండి హానికరమైన కాలుష్య కారకాలను తొలగించి, సహజ వడపోతగా పనిచేస్తాయి. మొక్కలు ప్రకృతి యొక్క స్వంత కార్బన్ సంగ్రహణ మరియు నిల్వ వ్యవస్థలుగా పనిచేస్తాయి, గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. కొత్త మొక్కల రకాలను అభివృద్ధి చేయడం ద్వారా, వ్యవసాయంలో దిగుబడిని పెంచి, ఆహార భద్రతను సాధించవచ్చు అని ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ ఉపాధ్యక్షులు దండా వెంకట శ్రీనివాస కుమార్,పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహనందం, రూరల్ మండల మాజీ అధ్యక్షులు గోరంట్ల పిచ్చయ్య, శివ, నాగంజనేయులు, బూత్ మెంబర్లు శ్రీలక్ష్మి,వర్షిత్,పావని, క్రాంతి, నాగలక్ష్మి, భవాని, రవి, మల్లేశ్వర్రావు పార్వతి, నరేంద్ర, మల్లీశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు నర్సింగ్ కళాశాలలో ఇండియా టీం కి పాలాభిషేకం


**దెందులూరు, సెప్టెంబర్ 29:( లక్ష్యం)**
మండలంలోని బి.ఆర్.డి నర్సింగ్ కళాశాలలో 2025 ఆసియా కప్ లో పాకిస్తాన్ పై ఇండియా విజయం సాధించిన శుభ సందర్భం పురస్కరించుకుని ఇండియా టీం కి పాలాభిషేకం చేశారు . చిన్నారులు,పెద్దలు, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భారతదేశం మీద అభిమానంతో, భారతదేశాన్ని గౌరవించాలని ,భారత భూమిపై పుట్టి పెరిగిన భారతదేశాన్ని గౌరవించి అభిమానించాలని తలంపుతో ఈ మధ్య కాలంలో జరిగిన ఇండియా పాకిస్తాన్ గొడవని దృష్టిలో పెట్టుకుని పాకిస్తాన్ మంత్రి చైర్మన్ గా ఉండి కప్పుని ఇస్తుంటే తిరస్కరించి ఎంతో కష్టపడి శ్రమ ఓర్చి విజయం సాధించినప్పటికీ కప్పు తీసుకోకుండా వచ్చేసిన భారత టీంని భారతదేశంలో ఉన్న ప్రతి వ్యక్తి ప్రతి ఒక్కరూ అభినందించి తీరాలని చిన్నారులకు, గ్రామస్తులకు తెలియజేశారు. చిన్నారులు ,పెద్దలు అందరూ పాలాభిషేకం చేసి , మిఠాయిలు పంచుకుని ఆనందించారు. భారత్ అభిమానిగా ఈ కార్యక్రమాన్ని సుబ్బిశెట్టి నూకరాజు నిర్వహించారు.



### అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా

# శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**నాదెండ్ల సెప్టెంబర్ 29 లక్ష్యం న్యూస్**
మండలంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కన్నులు పండుగ గా జరుగుతున్నాయి.8వ రోజు అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవిగా అలంకరించిన వేద పండితులు మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న లోకమాతను దర్శించుకోవడానికి ఉదయం నుండి భక్తులు తండోపుతండాలుగా దేవాలయాలకు వెళ్తున్నారు.దసరా నవరాత్రులు మొదలైన నాటి నుండి మండలంలోని అమీన్ సాహెబ్ పాలెం గ్రామంలో ఉన్న శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం, శ్రీ కోదండ రామాలయం, శ్రీ కాళికా దేవి ఆలయం, పి వి సి ఆయుర్వేదిక్ వైద్యశాలలో నవరాత్రుల సందర్భంగా పెట్టిన అమ్మవారి విగ్రహం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామంలో శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం దగ్గర మూడు వందల మందికిప్రతి రోజు అల్పాహారం,శ్రీ కోదండ రామాలయం దగ్గర మూడు వందలమందికి ప్రతి రోజు అల్పాహారం,పి వి సి ఆర్వేదిక్ వైద్యశాల దగ్గర ప్రతి రోజు రెండు వందల మందికి అల్పాహారం,శ్రీ కాళికా దేవి ఆలయం దగ్గర ప్రతి



రోజు వంద మందికిఅల్పాహారం, దసరా వేడుకలు సందర్భంగా ప్రతి రోజు ఉదయం పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదల పంపిణీ చేసి, సాయంత్రం స్వామి వారి ఆలయంలో




భజనలు, ప్రతిరోజు గ్రామస్తుల సహకారంతో నాలుగు నుండి ఐదు రకాల వెరైటీలతో అన్ని దేవాలయాల్లో సుమారు 900 మందికి అల్పాహారం పంపిణీ చేస్తున్నారు.

## వినతి పత్రము..



**గిద్దలూరు సెప్టెంబర్ 29 లక్ష్యం న్యూస్)**
ఈరోజు గిద్దలూరు ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుడిసె మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని అన్ని మండలాల మసీదుల కమిటీ సభ్యులు అందరూ కలిసి గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ఎండి ఫరూక్ గారి వద్దకు గిద్దలూరు నుండి పది వాహనాలలో (తుఫాను) దాదాపు 120 మంది ముస్లింలు కలిసివెళ్లి మసీదులలో పనిచేసే ఇమామ్ మరియు మౌజన్లా గౌరవ వేతనాలు గత 11 నెలల నుండి రాలేదని, అలాగే ఆదాయం లేని మసీదులలో పనిచేసే ఇమామ్, మౌజన్ల వేతనాల కొరకు కొత్తగా దరఖాస్తు చేసుకొని 8 సంవత్సరాలు అయిందని ఆ మసీదులు ఒక్కోర్డులో లిస్టులో కనపరిచారని కానీ ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని అందువలన మసీదు కమిటీ వాళ్లు ఇబ్బందులకు గురవుతున్నారని మీరు వెంటనే తగు చర్య తీసుకుని మసీదులలో పనిచేసే ఇమాము మరియు మౌజనులకు వేతనాలను వెంటనే మంజూరు చేయాలని కోరగా మంత్రివర్యులు స్పందించి వెంటనే రాష్ట్ర మైనారిటీ ఆఫీసుకు ఫోన్ చేసి ఇమాము మరియు మోసంలా వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఫోన్ ద్వారా వారికి తెలియజేశారు అలాగే మీరు గిద్దలూరు నుండి నంద్యాలకు వచ్చి మాకు వినతి పత్రము ఇచ్చినందుకు మంత్రి చాలా సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం కమిటీ లోని గోల్కొండ చాంద్ బాషా పఠాన్ సయ్యద్ పీర్ ఖాన్, హుస్సేన్ ఖాన్ గఫార్ మహమ్మద్ రఫీ షేక్ దస్తగిరి షేక్ ఖాసీం షేక్ ఫాజిల్ మాబు ఖాన్ ఖాజావలి నన్నెవలి జమాల్ దస్తగిరి మస్తాన్వలి నియోజకవర్గంలోని అన్ని మసీదుల పెద్దలు మరియు కమిటీ వారు పాల్గొన్నారు

### నగరంపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు ను మల్లయ్యపాలెం వరకు పొడిగించాలలని

# ఐదవ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత

– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (%్రా+=ా%) లో స్థానిక నాయకులతో కలిసి జీవీఎంసీ కమిషనర్ కు వినతి

**మధురవాడ లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 29**
జోన్ పరిధి లో గల మధురవాడ జంక్షన్ నుండి నగరంపాలెం వరకు వేస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్డు ను మల్లయ్యపాలెం వరకు పొడిగించాలనీ ఈరోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (%్రా+=ా%) లో స్థానిక నాయకులతో కలిసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కార్పొరేటర్ మొల్లి హేమలత జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మధురవాడ ప్రాంతం దినదిన అభివృద్ధి చెందుతూ జనవాసలు పెరుగుతూ ఉండడం వలన ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంటుందని, కావున తక్షణమే మధురవాడ లో గల మాస్టర్ ప్లాన్ రోడ్లను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని,ముఖ్యంగా మధురవాడ జంక్షన్ లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటం వలన నగరంపాలెం నుండి మల్లయ్యపాలెం మీదగా మిథిలాపురం కాలనీ వంద అడుగుల రోడ్డు పై నుండి కార్ షెడ్ జాతీయ రహదారికి వెళ్లాలంటే ఈ రోడ్డు ఉపయోగకరంగా ఉంటుందని కావున తక్షణమే నగరం పాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు ను మల్లయ్యపాలెం వరకు పొడిగించాలనీ ఈరోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (%్రా+=ా%) లో వినతి ఇవ్వడం జరిగిందనీ కార్పొరేటర్ హేమలత అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ,7 వ వార్డ్ కార్యదర్శి కానూరు అచ్యుతరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి దుర్గారావు, వాండ్రాశి మహేష్, వాండ్రాసి కొండలరావు, చిన్నారావు, శివ, లోకేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ దేవిగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు ,








**చంద్రంపాలెం లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 29**

జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు 8వ రోజు అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు అన్నసంతర్పణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి, ముందుగా అమ్మవారి మూల విరాట్ కు పంచామృత సుగంధ ద్రవ్యాలు అభిషేకం మరియు వందల సంఖ్యల బిందెల జలముతో కుంభాభిషేకం జరిపించడం జరిగింది అనంతరం ఈరోజు మూలా నక్షత్రం అమ్మవారి రోజు కావడంతో సరస్వతీదేవిగా అలంకరించడం అలంకరించి , అనంతరం సహస్ర కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది, మరియు సూర్య నమస్కారాలు, ఖడ్గ మాలా హోమం, నీరాజన మంత్రపుష్పం, మొదలగు కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ బృందం నిర్వహించడం జరిగింది,చంద్రంపాలెం వాస్తవ్యులు కీ" శే" పిళ్లా అచ్చన్న అక్కయ్యమ్మ గార్ల కుమారులు పిళ్లా పోతరాజు, లక్ష్మి, సూరి పాత్రుడు, సత్యవతి, వెంకటరమణ, అమ్మాజీ మరియు కుటుంబ ఆర్థిక సహాయంతో ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరుపబడింది, ఈ అన్నసంతర్పణ కార్యక్రమం లో సుమారు ఐదు వేల మంది పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు, సాయిప్రియా గార్డెన్ వాస్తవ్యులు తౌటియ్య, లక్ష్మిబాయ్ దంపతులు, జక్కం శ్రీధర్, మాలతి దంపతులు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో ఆలయంలో కేసరి బాత్ ప్రసాదాలు అమ్మవారికి నివేదించి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది,మూలా నక్షత్రం సరస్వతి దేవి జన్మ నక్షత్రం ఈరోజు కావడం తో ఆలయ ఆవరణలో పిల్లలకు వారి తల్లిదండ్రులు ఆలయ అర్చకులచే అక్షరాభ్యాసాలు జరిపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్క వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతిన శివ, జాయింట్ సెక్రటరీ పిళ్లా మోహన్ శివకృష్ణ, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పొట్నూరి హరికృష్ణ, బోగవిల్లి రాము,, పిళ్లా సన్యాసిరావు, దుర్గాశి సోంబాబు, యస్.ఆర్.బాబు, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా రమణ, పిళ్లా రాజు, మరుపిల్లి ఆనంద్, బంక వాసు, బైపిల్లి సురేష్, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, బి. సత్యన్నారాయణ, పీస రామారావు, పిళ్లా సత్యన్నారాయణ, జగుపిల్లి నాని, బోగవిల్లి నాని,
ఆలయ ముఖ్య సభ్యులు , చంద్రంపాలెం యూత్ సభ్యులు, అమ్మవారి సేవకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

# శ్రీ వీణ సంగీత ఉత్సవము







**తెనాలి సెప్టెంబర్29(లక్ష్యంన్యూస్)**

స్థానిక చెంచుపేట లోని పద్మావతి కల్యాణ మండపం లో శ్రీ విద్యా పీఠం,సాలిగ్రామ మఠం, జయలక్ష్మి మాతృ మండలి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల లో భాగంగా సోమవారం మూలా నక్షత్రం సందర్భముగా పరమ పూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి ( బాల స్వామీజీ ) పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ఆధ్వర్యంలో 108 మంది వీణా కళాకారుల చే వీణా వాద్య సంగీత గానామృతం జరిగినది. ఈ కార్యక్రమంలో నంబూరి వెంకట కృష్ణమూర్తి, పెనుగొండ వెంకటేశ్వర రావు, రావూరి సుబ్బారావు, ముద్దాభక్తుని రమణయ్య, పల్లపోతు మురళిమనోహర్, కుమార్ పంప్సఅధినేత కొత్త సుబ్రమణ్యం, గోపు రామకృష్ణ, రాజేశ్వర రావు, కమిటీ సభ్యులు జయలక్ష్మి మాతృ మండలి బృందం మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు

## స్వీకరించిన పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ జెవి.సంతోష్

## ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 95 ఫిర్యాదులు





**నరసరావుపేట సెప్టెంబర్ 29 (లక్ష్యం న్యూస్)::**

సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామానికి చెందిన షేక్ మాలిని మరియు ఆమె భర్త అయిన రన్ హుసేన్ వద్ద అదే గ్రామానికి చెందిన చిన్న జాన్ సైదా 45,000/- రూపాయలు,షేక్ కరీం జాన్ 28,000/- రూపాయలు, షేక్ బాజీ 1,62,000/- ఒక రూపాయలు నగదు తీసుకున్నట్లు, ఈ ముగ్గురు తీసుకున్న డబ్బులకు గాను వడ్డీ కానీ అసలు కానీ చెల్లించకుండా కాలయాపన చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు,ఆ డబ్బులు ఫిర్యాది కూలి పనులు చేసుకుని దాచుకున్నట్లు, పిల్లల చదువు నిమిత్తం డబ్బులు అవసరం అయి పై ముగ్గురిని అడిగితే డబ్బులు ఇవ్వకుండా నీకు దిక్కున చోట చెప్పుకొని బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు గాను అడ్మిన్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందినటువంటి నిడమనూరు వెంకటరావు కు కాకాని గ్రామ సర్వే నెంబర్ 288 -బి2సి లో 1.10సెంట్లు, 573 లో 0.36 సెంట్ల వ్యవసాయ భూమి ఉన్నట్లు, ఆవుల శివారెడ్డి,బత్తుల నాగలక్ష్మి, వీరంరెడ్డి పుల్లారెడ్డి, తోటల వెంకటేశ్వర రెడ్డి అను వారు ఫిర్యాది భూమి 1.10 సెంట్లు కొనుగోలు చేసినట్లు, వారు 1.10 సెంట్లు కొనుగోలు చేసి, రిజిస్టర్ సమయంలో 1.10 సెంట్ల కు బదులు మిగిలిన 0.36 సెంట్లు కూడా వ్రాసుకుని ఫిర్యాదిని దస్తావేజు చదవనివ్వకుండా బలవంతపెట్టి సంతకాలు చేయించి, రిజిస్టర్ చేయించుకున్నట్లు, ఆ తదుపరి ఫిర్యాది విచారించగా పై వారు 1.10 సెంట్లు కొనుగోలు చేసి, ఫిర్యాదిని నమ్మించి మోసగించి మిగిలిన 0.36 సెంట్లు కూడా రాసుకొని ఫిర్యాదిని మోసగించినట్లు, అదేమని ఫిర్యాది పై వారిని అడగగా వారు ఫిర్యాది ని దుర్భాషలాడుతూ చేతనైనది చేసుకో, నీకు దిక్కున చోట చెప్పుకో, ఈ విషయం ఎక్కడైనా చెబితే నీ ప్రాణాలు తీస్తామంటూ బెదిరిస్తూ ఫిర్యాది భూమి మొత్తం ఆక్రమించుకుని ఇబ్బంది పాలు చేస్తున్నందుకు గాను పై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. కనిగిరి మండలం ముసలిపల్లి గ్రామానికి చెందిన ఆల.గోపాల్ అను అతను గుంటూరు నందు బీటెక్ పూర్తి చేసినట్లు, ఆ సమయంలో ఫిర్యాది తో పాటు మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన యోగేంద్ర బాబు చదివినట్లు, ఫిర్యాది గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తరువాత హైదరాబాదులో కోచింగ్ తీసుకుంటూ చిన్న జాబు చేస్తూ మరియు క్యాటరింగ్ కు వెళ్లేవాడని, చిన్న జాబు సంపాదన సరిపోవట్లేదు అని తనతో పాటు చదివిన యోగేంద్ర కు చెప్పగా తనకు తెలిసినవారు జాబ్ ఇప్పిస్తారు అని 4.92 లక్షల రూపాయలకు దారుణంగా మోసం చేసినట్లు,అతను జాబ్ ఇప్పిస్తాను అంటే ఫిర్యాది తండ్రి వడ్డీకి తెచ్చి 3,20,000/- రూపాయలు ఇచ్చినట్లు, ఫిర్యాదుకు జాబు ఇప్పించే వ్యక్తి పాపకు బాగాలేదు అంటే 1,40,000/- రూపాయలు వడ్డీకి తీసుకువచ్చి ఇచ్చినట్లు, అదే విధంగా ఫిర్యాది క్యాటరింగ్ పనికి వెళ్లి దాచుకున్నటువంటి డబ్బులను ఇచ్చినట్లు, జాబ్ ఇప్పించకుండా మోసం చేసిన యోగేంద్ర గురించి వారి నాన్న గారికి తెలియజేయగా వారు ఫిర్యాదిని తిట్టి కొట్టబోయినట్లు, యోగేంద్ర కుటుంబ సభ్యులు అతనిని దాచిపెట్టి ఇబ్బంది పెడుతున్నందుకు గాను అతని పై చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామానికి చెందిన పదిమంది మహిళలు కలిసి శ్రీ కనకదుర్గ మహిళా పొదుపు సంఘం పేరిట గ్రూప్ ఏర్పాటు చేసుకుని కుబాదు పురం శాఖ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నందు 20,00,000/- రూపాయల డ్వాక్రా లోను పొందినట్లు, ఆ లోనుకు సంబంధించిన కిస్తీలను బ్యాంకు మేనేజర్ గారి సూచనల మేరకు వారి గ్రామానికి చెందిన బ్యాంక్ ఏజెంట్ పోకల నాగలక్ష్మి అను ఆమెకు గత ఆరు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ఒక్కొక్కరు 6000 రూపాయలు మరియు 1000 రూపాయలు పొదుపు కింద కలిపి మొత్తం 61,000/- రూపాయలు చెల్లిస్తున్నట్లు, అయితే సదరు బ్యాంకు ఏజెంట్ మే నెలలో చెల్లించవలసిన 61,000/- రూపాయలు బ్యాంకులో జమ చేయకుండా తన వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం వాడుకున్నట్లు బ్యాంక్ మేనేజర్ ద్వారా తెలుసుకున్నట్లు, సదరు వాడుకున్నటువంటి డబ్బుల గురించి అడగగా ఓకల నాగలక్ష్మి మరియు అతని భర్త అసభ్యకర పదజాలం జ్యోతి మీ డబ్బులు ఇవ్వము ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి అని బెదిరిస్తున్నట్లు, పోకల నాగలక్ష్మి డ్వాక్రా యానిమేటర్ మరియు బ్యాంకు ఏజెంట్ గా ఉన్నందున ఏదో కారణం చెప్పి గ్రూపు సభ్యుల బ్యాంకు మరియు డ్వాక్రా పుస్తకాలు గత 10 నెలలుగా ఆమె వద్దనే ఉంచుకున్నట్లు కావున అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. నరసరావుపేట బరంపేట కు చెందిన టి. చంద్రశేఖర్ మరియు 400 మంది సభ్యులు ప్రతి నెల చరిష్మా లక్కీ స్కీం - 3 నందు గ్రూపు లోని సభ్యులు ఒక్కొక్కరు 2000/- రూపాయలు చొప్పున 36 నెలలు 72,000/- కట్టినట్లు,ఆ సమయంలో చరిష్మా లక్కీ స్కీమ్ - 3 చైర్మన్ ఏలూరు స్రవంతి, మేనేజింగ్ డైరెక్టర్ ఏలూరు నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏలూరు నరేంద్ర, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ మరియు స్కీం మేనేజర్ బాలు కలిసి స్కీమ్ ను నడిపినట్లు, వీరు ప్రతి నెల డ్రా తీసి విజేతలకు నగదు అందజేసినట్లు, 34 వ డ్రా నుండి నుండి విజేతలకు నగదు ఇవ్వకుండా 36 వ డ్రా రోజు వరకు చరిష్మా గ్రూప్ ఎండి ఏలూరి నాగేశ్వరరావు గ్రూపు సభ్యులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 15 తారీఖు లోపు మీ అందరికీ కలిపి ఒక్కొక్కరికి 77,000/- ఇస్తామని తెలియజేసినట్లు,వారు చెప్పిన సమయం పూర్తి అయిన తర్వాత స్కీము కు సంబంధించిన సభ్యులు ఎవరు అందుబాటులో లేకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్లు, స్కీం నడిపినటువంటి పై నలుగురు కనబడకుండా వారి బ్రాంచ్ ఖాళీ చేసి వెళ్లినట్లు, ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తున్నందుకు గాను మోసపోయిన తనకు న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ (పరిపాలన) జెవి.సంతోష్ తో పాటు, క్రైమ్ అడిషనల్ ఎస్పీ సిహెచ్.లక్ష్మీపతి, నరసరావు పేట మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఎం.వెంకటరమణ పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ పరం తగదు

## డి. హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె.వి.ప్రభాకర్



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి , సెప్టెంబర్ 29**

ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ పరం చేసే ఆలోచనను విరమించుకోవాలని డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె.వి.ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో డి.హెచ్.పి.ఎస్ జిల్లా కార్య వర్గ సమావేశం ఎస్. రాజులు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి డి.హెచ్ పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి.పి.పి పద్ధతిలో నడపాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేసారు. వైద్య విద్య ను ఎస్సీ. ఎస్టీ , బడుగు , బలహీన వర్గాలకు దూరం చేయాలనే సంకల్పంతో ఉందని , రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేసారు. అక్టోబర్ 31 న విశాఖ పట్నం లోని పౌర గ్రంధాలయం లో డి.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వ హిస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశం లో డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల రాంబాబు , ఉపాధ్యక్షులు పెద పూడి దుర్గా రావు , నాయకులు జి.ఆనంద్ , కిరణ్ కుమార్ , కె.వన జాక్షి , దేముడమ్మ , పుష్ప లత పాల్గొన్నారు .

# వృద్ధురాలి కోసం కదలి వచ్చిన సబ్ కలెక్టర్



తెనాలి సెప్టెంబర్29(లక్ష్యంన్యూస్) తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. శలపాడుకు చెందిన లక్ష్మీకాంతమ్మ అనే వృద్ధురాలు తన సమస్యపై అర్జీ ఇచ్చేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. వృద్ధురాలి పరిస్థితిని చూసి చలించిపోయిన సబ్ కలెక్టర్ సంజనాసింహ కుర్చీలో నుంచి లేచి వృద్ధురాలి వద్దకు వచ్చి నేలపై కూర్చుని ఆమె సమస్యను విన్నారు. పరిష్కారానికి హామీ ఇచ్చి, భోజనం పెట్టి పంపాలని సిబ్బందికి సూచించారు.

# రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూమ్ ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న జీవి ఆంజనేయులు, చదలవాడ అరవింద్ బాబు, కన్నా లక్ష్మీనారాయణ





**నరసరావుపేట సెప్టెంబర్ 29 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూమ్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. షోరూమ్‌ను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ నరసరావుపేట, పల్నాడు పరిసర ప్రాంతాల్లో ఆధునిక ఫర్నిచర్ అవసరాలను తీర్చగలిగే స్థాయిలో రామచంద్ర బ్రదర్స్ తీసుకువచ్చిన ఈ మెగా షోరూమ్ స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అత్యాధునిక నాణ్యమైన ఫర్నిచర్‌ను సముచిత ధరకే అందిస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. నిర్వాహకులు ఈ కొత్త షోరూమ్ ద్వారా గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాల కోసం వినూత్న ఫర్నిచర్ డిజైన్లను అందించనున్నట్లు తెలిపారు. కస్టమర్లకు మరింత ఎంపికలు, మంచి సేవలు అందించడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర బ్రదర్స్ శాసనసభ సభ్యులను ఘనంగా బొకే లతో శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా-దీపావళి పండుగ సందర్భంగా

## నందిగామ పట్టణ మున్సిపల్ కార్మికులకు

## ఉచిత బియ్యం పంపిణీ



పోలిశెట్టి వెంకట్రావు - శైలజ దంపతుల సహకారంతో నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజు , మున్సిపల్ చైర్మన్ కృష్ణకుమారి , ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు చేతుల మీదగా పంపిణీ చేశారు.నందిగామ సమీపం నవాబుపేట గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ ను స్మరించుకుంటూ వారి కుమారుడు పోలిశెట్టి వెంకట్రావు - శైలజ దంపతుల సహకారంతో ఆర్యవైశ్య సంఘం నందిగామ ప్రముఖుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో నందిగామ పట్టణ మున్సిపల్ నందిగామ పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కార్మికులకు ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున సాంబ



మసూరి బియ్యం ఉచిత పంపిణీ చేశారు.

# జీఎస్టీ పోస్టర్ ను ఆవిష్కరించిన తాసిల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్.



**చిలకలూరిపేట సెప్టెంబర్ 29 లక్ష్యంన్యూస్**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ప్రధాన సంస్కరణల్లో భాగంగా జీఎస్టీ అనేక వస్తువులు పై తగ్గించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. సోమవారం వినియోగదారుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు రూపొందించిన జీఎస్టీ పోస్టర్ ను తహసిల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సంఘం ప్రజలలో జీఎస్టీ తగ్గింపు సందేశాన్ని కరపత్రికల ద్వారా వాణిజ్య కూడళ్లలో ప్రచారం చేయటం జరిగింది అని తెలిపారు. వినియోగదారులు తగ్గిన జీఎస్టీ నీ పరిగణనలోకి తీసుకొని వస్తువులు కొనుగోలు చేయాలన్నారు. అదే విధంగా పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా జీఎస్టీ కాలిక్యులేటర్ వస్తుందన్నారు. ప్రజలు అవగాహన కలిగి ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్, రవి నాయక్, విక్రమ్, విద్యాసాగర్ తదితర రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 22లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ ను అందజేసిన కన్నా


సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కన్నా,కొమ్మాలపాటి తదితరులు..

**సత్తెనపల్లి,సెప్టెంబర్ 29(లక్ష్యం న్యూస్):** సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఇరవైఒక్క లక్ష తొంబై ఒక్కవేల ఆరు వందల తొంభై ఎనిమిది రూపాయల చెక్కులను సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ, జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ బాధితులకు అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన లబ్దిదారుల వివరాలు

నోముల రేవంత్ సాయి (అబ్బూరు)25 వేల రూపాయలు, మానుకొండ వెంకట నరేష్ (అబ్బూరు) 1లక్ష 42వేల 229 రూపాయలు,గుళ్ళపల్లి విజయలక్ష్మి (ఫణిదం )33వేల147 రూపాయలు,యలవర్తిపాటి షేక్ మహబున్నీసా (కోమెరపూడి )60 వేల రూపాయలు,సయ్యద్ మస్తాన్ (కోమెరపూడి ) 40వేల 350 రూపాయలు,షేక్ బాజీ (గుజ్జర్లపూడి ) 30 వేల రూపాయలు,పుట్టా మల్లేశ్వరి (గుజ్జర్లపూడి ) 78వేల రూపాయలు,గంగూరు వెంకట మహాలక్ష్మి(గుజ్జర్లపూడి) 80వేల రూపాయలు, జింకా సుబ్బయమ్మ (ధూళిపాళ్ళ) 80వేల 364 రూపాయలు, మార్తా నరస వాణి (ధూళిపాళ్ళ) 35 వేల రూపాయలు,కోయా వెంకటేశ్వరావు (కట్టావారి పాలెం) 90వేల రూపాయలు,మువ్వా శ్రీనివాసరావు (కంటెపూడి) 51వేల 676 రూపాయలు,లింగిశెట్టి సాంబశివరావు (గుడిపూడి ) 56వేల 942 రూపాయలు,గద్దె నాగేశ్వరావు (గుడిపూడి ) 56వేల 887రూపాయలు,ముంద్రా సంధ్యారాణి (కంకణాలపల్లి ) 56వేల 310 రూపాయలు,రేపూడి చిన్న యలమంద (లక్కరాజు గార్లపాడు) 36వేల 300రూపాయలు,పుట్లగుంట లక్ష్మి నారాయణ (నకరికల్లు) 40వేల రూపాయలు,చంద్ర గురుబ్రహ్మం (కండ్లకుంట) 65వేల 95 రూపాయలు,కొండేటి శశాంక్ (నరసింగపాడు ) 80వేల రూపాయలు,యడవల్లి కోటేశ్వరరావు (గోళ్ళపాడు ) 45వేల రూపాయలు,కామేపల్లి వెంకట్రావు (మాదల ) 25 వేల రూపాయలు, మేడా రామకోటేశ్వరావు (లంకెల కూరపాడు) 41వేల 800 రూపాయలు,తిరుపతి దానయ్య (చాగంటి వారిపాలెం) 51వేల 479 రూపాయలు,మారురి రమణా గ (చాగంటి వారిపాలెం) 48వేల 55 రూపాయలు, తిరుమల కొండలు (చౌటపాపాయపాలెం ) 1లక్ష 16 వేల 401 రూపాయలు,కోటపాటి మనోజ్ కుమార్ గ (బలిజేపల్లి) 35వేల రూపాయలు,నారిశెట్టి శివ గంగా (గణపవరం )38 వేల 645 రూపాయలు,కేతావత్ జితేష్ నాయక్ (సత్తెనపల్లిపట్టణం) 1లక్ష 25 వేల 180 రూపాయలు,దూళ్ల అశోక్ (సత్తెనపల్లిపట్టణం) 85 వేల రూపాయలు,కందగడ్ల భావన (సత్తెనపల్లిపట్టణం) 1లక్ష 9 వేల 660 రూపాయలు,సుఖమంచి మీనాక్షి గ (సత్తెనపల్లిపట్టణం) 37 వేల 779 రూపాయలు,షేక్ హమీద్ (సత్తెనపల్లిపట్టణం ) 36 వేల 884 రూపాయలు, ఎకటి వెంకాయమ్మ గ (సత్తెనపల్లిపట్టణం) 1 లక్ష 61 వేల 800 రూపాయలు,కట్టేకోట హనుమయ్య (సత్తెనపల్లిపట్టణం) 51 వేల 695 రూపాయలు,ఓర్సు శ్రీనివాసరావు (సత్తెనపల్లిపట్టణం) 45 వేల రూపాయలు.ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# తెనాలి పట్టణంలో అభివృద్ధి శూన్యం కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ధ్వజం



**తెనాలి సెప్టెంబర్29(లక్ష్యంన్యూస్)** తెనాలి పట్టణంలో అభివృద్ధి పూర్తిగా అగిపోతుందని, కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల,టెండర్లు పిలచి ఏళ్లు గడుస్తున్న ఒక పని కూడ కాంట్రాక్టర్‌లు ప్రారంభించటంలేదని, దీనికి ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తుందంటూ పలువురు వైఎస్సార్‌సీపీ, టీడీపీ కౌన్సిలర్‌లు ఆరోపించారు. తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని సోమవారం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు.ఎజెండాలోని ఏడోవ అంశం చదవటం పూర్తి కాగానే టీడీపీ కౌన్సిలర్‌లు దేసు యుగంధర్, పసుపులేటి త్రిమూర్తిలు లేచి మున్సిపల్ కార్యాలయం వెనుక అసంపూర్తిగా ఉన్న స్వర్ణ కారుల భవనంలో శానిటేషన్ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశించి వారం దాటుతున్న ఎందుకు పనులు ప్రారంభించలేదని ప్రశ్నించారు. కనీసం దాని ఆవరణలోని మురుగు నీరును కూడ తొలగించలేదని ఆరోపించారు. మరో వారం రోజుల్లో ఆవరణను శుభ్రం చేస్తామని ఇన్‌చార్జి కమిషనర్ పి శ్రీకాంత్ తెలిపారు. ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్‌కు నాలుగురోజుల్లో బాగు చేస్తామని చెప్పి మీరు ఆయన ఆదేశాలు ఎందుకు విస్మరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు ఆగిన మీరు వారం ఎందుకు ఆగలేకపోతున్నారని ఇన్‌చార్జి కమిషనర్ అనటంతో మీ వల్లే టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్‌లు ముందుకు రావటం లేదని ఆరోపించారు. మీ పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ఇంతలో ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ మొవ్వా యేసుబాబు కలుగజేసుకుని యాక్షన్ ప్లాన్ తయారు చేశామని నాలుగురోజుల్లో ఆవరణంత శుభ్రం చేస్తామని హామీ ఇవ్వటంతో శాంతించారు. దసరా అనంతరం కౌన్సిలర్‌ల సమక్షంలో కాంట్రాక్టర్‌లతో సమావేశం నిర్వహిస్తే ఎక్కడ లోపాలు ఉన్నాయో తెలుస్తాయని, ఆదిశగా అడుగులు వేయాలని కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య సూచించారు. దీనికి చైర్‌పర్సన్ రాధిక అంగీకారం తెలిపి వెంటనే సమావేశం నిర్వహించాలని కమిషనర్‌ను ఆదేశించారు.సమస్యలపై ఏకరువు పెట్టిన కౌన్సిలర్‌లు. తన వార్డులో షిల్ట్ తీయటం లేదని కౌన్సిలర్ మొఘల్ ఆహ్మద్ బేగ్, చినరావూరు కమ్యూనిటీ హాల్‌లో వ్యర్థాలు తొలగించాలని, దాని పనులు పూర్తి చేయాలని కౌన్సిలర్ కుర్రా సుజాత కోరారు. 27వ వార్డులో కాల్వకు సైడ్ వాల్స్ నిర్మించాలని కౌన్సిలర్ బోయపాటి అరుణ, కుక్కల సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ దాసరి వీరవసంతరావు, రోడ్లు, కాల్వలు, కల్వర్టులు నిర్మించాలని, మంచినీటి కుళాయి కనెక్షన్‌లు లేకపోయిన బిల్లులు వేస్తున్నారని, వాటిని రద్దు చేయాలని కౌన్సిలర్‌లు షేక్ ఇస్మాయేల్, కొమరబత్తిని జయపాల్, గోగిరెడ్డి మానసరెడ్డి, ఆవుల కోటయ్య, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, తాడిబోయిన బ్రహేశ్వరరావులు కోరారు. కంపోస్ట్ యార్డులో వ్యర్థాలు ఎప్పటికి పూర్తిగా తొలగిస్తారంటూ కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య ప్రశ్నించారు. వచ్చే సమావేశంలో దానికి సంబంధించిన వివరాలతో రావాలని సూచించారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశలలో కౌన్సిలర్‌లు, కోఅప్షన్ సభ్యులు, వివిద విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహం వద్ద బెల్లంకొండ దంపతుల అన్నదానం


అన్నదానం చేస్తున్న బెల్లంకొండ దంపతులు

సత్తెనపల్లి,సెప్టెంబర్ 29(లక్ష్యం న్యూస్): కొత్తపేటలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద అన్నదానం చేసిన బెల్లంకొండ నరసింహారావు దంపతులు. సత్తనపల్లి పట్టణంలోని 19వ వార్డులో దసరా నవరాత్రుల సందర్భంగా విగ్రహం వద్ద మూల నక్షత్రం సందర్భంగా విచ్చేసిన భక్తులకు బెల్లంకొండ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లంకొండ నరశింహారావు ధర్మపత్ని వెంకటరామ సుబ్బమ్మల ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, కొత్తపేట ప్రజలు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండగ సంస్కృతి సంప్రదాయం



బతుకమ్మ పండగ యొక్క విశిష్టత మణికంఠ మాస్టారు

శ్రీ నవయుగ మణికంఠ కోలాట బృందం గ్రామ గ్రామాన బతుకమ్మ ఆడే మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న శ్రీ నవయుగ మణికంఠ కోలాట బృందం కోలాట గురువు శ్రీ మణికంఠ మాస్టర్ సంస్కృతి సంప్రదాయం బతుకమ్మ తెలంగాణ ఆత్మస్వరూపం ప్రారంభం & ప్రాధాన్యం

మహాలయ అమావాస్య నాడు మొదలై దుర్గాష్టమి వరకు జరుపుకునే తొమ్మిది రోజుల మహోత్సవం బతుకమ్మ. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు ప్రకృతిని స్త్రీత్వాన్ని శక్తిని సమైక్యతను ఆరాధించే ఆధ్యాత్మిక సాంస్కృతిక సంబరం పుష్పాలతో గోపురాకారంలో అలంకరించిన పసుపు గౌరమ్మ రూపాన్ని మహిళలు సమష్టిగా పూజించి పాటలు పాడుతారు

పుష్పాల ప్రాధాన్యం

తంగేడు బంతి గునుగు మందార మల్లె వంటి పుష్పాలు ఔషధ గుణాలూ కలిగినవే ప్రతి పువ్వు ఒక శక్తిని ఒక ఆశీర్వాదాన్ని సూచిస్తుంది

తొమ్మిది రోజుల బతుకమ్మ

ప్రతి రోజు ప్రత్యేక పేరు ప్రత్యేక నైవేద్యం ప్రత్యేక ఆరాధనతో ఉంటుంది

1 ఎంగిలిపువ్వుల బతుకమ్మ
నువ్వులు బియ్యం పిండివంటలు
2 అటుకుల బతుకమ్మ
అటుకులు బెల్లం పప్పు నైవేద్యం
3 ముద్దపప్పు బతుకమ్మ
ముద్దపప్పు పాలు బెల్లం
4 నానబియ్యం బతుకమ్మ
నానబెట్టిన బియ్యం పాలు బెల్లం
5 అట్ల బతుకమ్మ
బియ్యం పిండితో అట్లు దోసెలు
7 అలిగిన బతుకమ్మ
అలక తొలగించే ఆరాధన ప్రత్యేక నైవేద్యం లేకుండా
7 వేపకాయల బతుకమ్మ
వేపకాయ ఆకారంలో వంటలు
8 వెన్నముద్దల బతుకమ్మ
నువ్వులు వెన్న బెల్లం వంటలు
19 సద్దుల బతుకమ్మ
ఐదు రకాల అన్నాలు పెరుగన్నం పులిహోర నిమ్మకాయ అన్నం కొబ్బరి అన్నం నువ్వుల అన్నం ఈ రోజు నిమజ్జనం జరుగుతుంది

**ఆధ్యాత్మిక & సాంస్కృతిక భావం**

బతుకమ్మను గౌరీదేవి స్వరూపంగా ఆరాధిస్తారు తొమ్మిది వరుసలు నవదుర్గలు నవనిధులు నవగ్రహాలు నవరాత్రులు నవావరణాలు అన్నదానికి ప్రతీక బతుకమ్మ పూజ శ్రీచక్రార్చనకు ప్రతిపదం అని భావిస్తారు సతీదేవి త్యాగం గౌరీదేవి కరుణ దుర్గాదేవి శక్తి ఇవి బతుకమ్మలో ప్రతిబింబిస్తాయి సామాజిక ప్రాధాన్యం

బతుకమ్మ పూజ కేవలం ఆరాధన కాదు స్త్రీలు కుటుంబాలు గ్రామం మొత్తం చేరి పాటలు నృత్యాలు భక్తితో మమేకమయ్యే సమూహోత్సవం ఇది తెలంగాణ జానపద సంస్కృతికి చిరస్మరణీయ చిహ్నం

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు డిజిటల్ బుక్ శ్రీరామరక్ష

**- తెలుగుదేశం పార్టీ నాయకులారా భ్రమలు వీడండి రేపు 2029 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం**
**- ఖాయం మా కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవటం ఖాయం**
**- మా పార్టీ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని రక్షించడానికి ఏ నాయకుడి సిఫార్సు పనిచేయదు**



**నరసరావుపేట సెప్టెంబర్ 29 (లక్ష్యం న్యూస్)::** స్థానిక గుంటూరు రోడ్డు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 24 /9/25 తేదీన డిజిటల్ బుక్ కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగిందని ,ఈరోజు నరసరావుపేట నియోజకవర్గంలో ఆవిష్కరించుకోవడం జరుగుతుందని ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పై కూటమి ప్రభుత్వం భౌతిక దాడులకు పాల్పడటం జరిగిందని, అదేవిధంగా సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు, గంజాయి కేసులు బనాయించడం జరిగిందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల వాహనాలను కూడా ధ్వంసం చేయడం, ఇళ్లను సైతం ధ్వంసం చేయటం, పలు రకాలుగా అనేక ఇబ్బందులు చేయడం జరిగిందని ,ఇబ్బంది పడ్డ ప్రతి కార్యకర్త ఈ డిజిటల్ బుక్ నందు తాము ఎదుర్కొన్న ఇబ్బందులను నమోదు చేయాలని, ఈ డిజిటల్ బుక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శ్రీరామరక్ష అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జగనన్న ఇస్తున్న రక్షణ అని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మా పార్టీ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన ఎవర్ని వదిలిపెట్టకుండా ప్రతి ఒక్కరిని చట్టం ముందు నిలబెడతామని ఈ సందర్భంగా తెలియజేశారు . సచివాలయ ఉద్యోగస్తులు మరియు అంగన్వాడి ఉద్యోగస్తుల అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, టిడిపి నాయకుల మాటలు విని అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని రేపు అధికారంలోకి వస్తే ఎవరిని వదిలిపెట్టమని ఆరోజు ఏ నాయకుడి సిఫార్సు కూడా పనిచేయదని ,వైయస్సార్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన వారందరికీ తప్పకుండా బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా తెలియజేశారు .పార్టీ అధికారంలోకి వచ్చాక ఎవరైతే మా పార్టీలో చేరడానికి వస్తారో,వారు ఎవరిని కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అనుమతి లేకుండా చేర్చుకునే ప్రసక్తే లేదని తెలియజేస్తూ ఇంకా 15 సంవత్సరాలు అధికారంలో ఉంటామని టిడిపి నాయకులు భ్రమపడుతున్నారని ఇకనైనా భ్రమలు వీడండి అని, అసెంబ్లీలో కూటమి ఎమ్మెల్యేలు మాట్లాడేది వింటే మీకే అర్థమవుతుందని తెలియజేశారు. ఈ డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా మరియు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# బెస్ట్ టీచర్ జ్యోతి కి సత్కారం



**దెందులూరు , సెప్టెంబర్ 29 (లక్ష్యం)**

అంకితభావం ఏ రంగంలో అయినా గుర్తింపు తెస్తుందని దెందులూరు సాల్వేషన్ ఆర్మీ కోర్ ఆఫీసర్ మేజర్ కాకి రమణయ్య ,రిటైర్డ్ టెరిటోరియల్ కమాండర్ జోషియా, తెలంగాణ హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ పల్లె హర్షవర్ధన్ సిలువకుమారి అన్నారు. సోమవారం దెందులూరు గౌడ వీధి లోని సాల్వేషన్ ఆర్మీ మిలీనియం చర్చిలో ఇటీవల బెస్ట్ టీచర్ గా అవార్డు పొందిన కొత్తపల్లి జ్యోతిని సత్కరించారు. టీచరుగా పాఠశాలలో అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘస్తులు గ్రామస్తులు ఉన్నారు.

# యోగేశ్వరరావు పార్వతీవదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట సెప్టెంబర్ 29 లక్ష్యం న్యూస్**

మండలం లోని బొప్పూడి గ్రామ వాస్తవ్యులు పూసల యోగేశ్వరరావు స్వర్గస్తులైన విషయం తెలుసుకొన్న శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్ బొప్పూడి లో ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించరు.

# విద్యుత్ ఛార్జీల విషయంలో మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం - యాగంటి



మాట్లాడుతున్న యాగంటి మల్లికార్జునరావు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన ప్రకారం విద్యుత్ ఛార్జీలు తగ్గింపు నిర్ణయాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకొందని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. గత ఐదు సంవత్సరాలలో విద్యుత్ వ్యవస్థని భ్రష్టు పట్టించి, నష్టాల్లోకి నెట్టారు అని, వారి స్వలాభం కొరకు ఎక్కువ రేటుకు ప్రైవేట్ రంగ సంస్థల నుంచి విద్యుత్ కొనుగోలు చేసి, ఆంధ్ర రాష్ట్ర ప్రజల మీద భారీ ఎత్తున చార్జీలు వసూలు చేశారని యాగంటి మండిపడ్డారు. తక్కువ రేటుకే విద్యుత్ కొనుగోలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉన్న పరిపాలన అనుభవం తో విద్యుత్ శాఖని గాడిని పెట్టడంతో దాదాపు 1,000 కోట్లు ఆదా అయిందని, ఆ వెయ్యి కోట్లు నవంబర్ నెల నుంచి వినియోగదారులకు ప్రతి యూనిట్ పై 13 పైసలు తగ్గించి ప్రజలకు మేలు చేయడం జరుగుతుందని వెల్లడిరచారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కార్పోరేటర్ సుంకరి శ్రీనుపై చర్యలు తీసుకోవాలి


కార్మికురాలకు సంఘీభావం తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పారిశుధ్య కార్మికురాలను దూషించిన కార్పోరేటర్ సుంకరి శ్రీను పై చర్యలు తీసుకోవాలని మాచర్ల సిటియు, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలో పారిశుధ్య కార్మికురాలను నగర కార్పొరేటర్ సుంకరి శ్రీను అసంబద్ధ, అసభ్య పదజాలంతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి, బూతులతో తిడుతూ, అధికారులను సైతం అగౌరపర్చటాన్ని పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తీవ్రంగా ఖండించారు. సుంకరి శ్రీను పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని కార్మిక సంఘాల్కెన సిటియు, సిఐటియు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు పారిశుధ్య కార్మిక నాయకులు కొమెర రమణ, దేవళ్ల రమణ, సాగర్ బాబు, కొండలు, సిటియు పారిశుధ్య కార్మిక నాయకులు మాచర్ల కన్నయ్య, అన్నమ్మ, వేముల శివ, పోలేపల్లి కుమారి పాల్గొని గుంటూరు లో పారిశుధ్య కార్మికురాలిపై జరిగిన సంఘటనకు బాధితురాలికి సంఘీభావంగా మద్దతు తెలియజేయడం జరిగింది.

# మూలా నక్షత్రం రోజు దర్శనం...
# జ్ఞాన సంపదకు మార్గం..








**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్**

– భక్తజన పరవశం...– అర్ధరాత్రి నుంచే భక్తులతో నిండిపోయిన ఆలయ పరిసర ప్రాంతాలు...– భక్తులను క్రమపద్ధతిలో దర్శనానికి పంపేందుకు కృషి చేస్తున్న అధికారి యంత్రాంగంమూలా నక్షత్రం అందుకే కనకదుర్గా దేవి.. సరస్వతీ దేవీ మాత రూపంలో దర్శనం ఇస్తున్నారు.అమ్మలగన్న ముగ్గురమ్మల మూలపుటమ్మ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ భక్తులకు సరస్వతి దేవి రూపంలో దర్శనమిస్తున్నారు. నవరాత్రులలో ఎంతో ప్రాశస్త్యం కలిగిన మూలా నక్షత్రం రోజైన అమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిస్తూ విద్యాబుద్ధులు ప్రసాదిస్తుంది. మూలా నక్షత్రం అనగా జగన్మాత జన్మనక్షత్రం.. అందుకే ఎంతో ప్రాశస్త్యం కలిగిన రోజుగా భావిస్తారు. దీంతో ఇంద్రకీలాద్రి భక్తులతో అర్ధరాత్రి నుండే కిటకిటలాడుతోంది. సరస్వతి దేవిని దర్శించుకుని పూజలు చేస్తే.. విద్యాబుద్ధులు, చక్కని తెలివితేటలను ప్రసాదిస్తుంది. మూలా నక్షత్రం శ్రీఅమ్మవారి జన్మనక్షత్రం.. మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతిగా శక్తిస్వరూపాలతో దుష్ట సంహారం చేసిన శ్రీదుర్గాదేవికీ శరన్నవరాత్రి ఉత్సవాలలో మూలా నక్షత్రం రోజున వాగ్దేవతామూర్తి అయిన సరస్వతీ అవతారంలో అలంకరించబడుతుంది. మూలానక్షత్రం నుంచి విజయదశమి వరకు విశేష పుణ్య దినాలుగా భావించి శ్రీ దుర్గమ్మను ఆరాధిస్తారు. భక్తజనుల అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించే జ్ఞానప్రదాయిని శ్రీసరస్వతీదేవి. శ్రీ సరస్వతీదేవి దర్శనం అఖిల విద్యాభ్యుదయ ప్రదాయకం.

ఇలాంటి పర్వదినాన అమ్మవారిని దర్శించుకున్న మన రాష్ట్ర రాజకీయ ప్రముఖులు. విజయవాడ పార్లమెంటరీ సభ్యులు కేసినేని చిన్ని, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, పౌర సంబంధాల గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పార్థసారథి, అక్షించక మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకరు అమ్మవారిని దర్శించుకున్నారు.


## జున్నా ఆధ్వర్యంలో 500 మందికి
# అక్షరాభ్యాసం , అన్నదానం


విద్యాభ్యాసన కార్యక్రమంలో పాల్గొన్న జున్నా దంపతులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ జున్నా శ్రీనివాసరెడ్డి పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం 500 మంది బాల బాలికలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. దసరా నవరాత్రులలో భాగంగా శ్రీ సరస్వతి దేవి పూజా కార్యక్రమంను పురస్కరించుకొని పట్టణంలోని మాతా అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయం, శ్రీ సాయిబాబా ఆలయాల్లో శ్రీనివాసరెడ్డి దంపతులు పూజలు నిర్వహించి, 500 మంది బాల బాలికలకు అక్షరాబ్యాసం చేయించడం జరిగింది. బాల బాలికలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బాలబాలికలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆలయ కమిటి వారు తీర్థప్రసాదాలు అందజేశారు.

## బ్లాక్ బార్లీ పొగాకు
# సాగు చేయుద్దు


మాట్లాడుతున్న మండల వ్యవయాధికారిణి డి. పాపకుమారి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మండల పరిధిలోని రైతులెవ్వరూ బ్లాక్ బార్లీ పొగాకు పంటను సాగు చేయుద్దని మండల వ్యవయాధికారిణి డి. పాపకుమారి కోరారు. సోమవారం స్తానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎన్‌పోర్స్‌మెంట్ టీం( వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్) ఆధ్వర్యంలో బ్లాక్ బార్లీ పొగాకు రకముల సాగు నివారించుట కొరకు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి పాపకుమారి మాట్లాడుతూ బ్లాక్ బార్లీ పొగాకు పంటను ఎవరు సాగు చేయవద్దని, వైట్ బార్లీ పొగాకు సాగు చేసిన బాండ్ ఉంటేనే సాగు చేయాలని తెలిపారు. అదేవిధంగా పొగాకు ప్రత్యామ్నాయంగా పొగాకు బదులు అపరాలు పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు కూడా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## జోగి వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న
## ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే



**పార్వతిపురం మన్యం జిల్లా: సెప్టెంబర్ 29: లక్ష్యం న్యూస్**

కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం, డంగభద్ర గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు ఆహ్వానం మేరకు సోమవారం నాడు జోగివారి వివాహ రిసెప్షన్ లో పాల్గొని చి.కు. ప్రణయ కుమారి , చి. శ్రీకాంత్ లను అక్షింతలు వేసి, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరిఆశీర్వదించారు. వారి వెంట రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, దత్తి లక్ష్మణరావు, డొంకాడ రామకృష్ణ, సత్యం నాయుడు, రాంబాబు, శ్రీరామ్ మూర్తి నాయుడు, తవిటి నాయుడు, ముదిలి బాబు విజయంకుశం, సుమన్, నారాయణ స్వామి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి కి కొమరాడ మండలంలో ముఖ్య సమస్యల పైన వినతి

### -వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని హామీ



**పార్వతీపురం మన్యం జిల్లా : సెప్టెంబర్ 29 : లక్ష్యం న్యూస్**

పార్వతీపురం మండలం :కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు అనగా సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ డాక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి కి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హెచ్ రామారావు మాట్లాడుతూ కొమరాడ మండలంలో గల 2006లో ప్రారంభించిన పూర్ణపాడు లాబేసువంతెన పెండింగ్ పనులు 19 సంవత్సరాలు దాటిన ఇంకా పూర్తి కాలేదని దీనివల్ల 9 పంచాయితీలు 42 గిరిజన గ్రామాల ప్రజల జీవితాలు గాలిలో కలిసిపోయే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో గతంలో కలెక్టర్ కార్యాలయం లో పలు సార్లు గ్రీవెన్స్ ఫిర్యాదు నేపథ్యంలో 15 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు పత్రిక ప్రకటనలో జీవో కాపీ పంపించడం జరిగిందని అయితే ఆ 15 కోట్లు వెంటనే టెండర్లు ఖరారు చేసి పూర్ణపాడు లాబే సు వంతెన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అలాగే పార్వతిపురం ఐటీడీఏ గిరి వెలుగులో పనిచేసిన ఏపీ డివై సత్యం నాయుడు పైన కొన్ని ఆరోపణలు పై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నేటికీ పూర్తిస్థాయి నివేదిక బయటకు పెట్టకపోవడం చాలా అన్యాయం కాబట్టి వెంటనే దర్యాప్తు నివేదిక బయట పెట్టాలని అలాగే కొమరాడ మండలంలో గల నయా కుంతేసు పూడేస్ మసిమండ కెమిసిలపాలెం గుణదతిలేస్ చిన్న కేర్జలా పంచాయితీ పరిధిలో గల అన్ని గిరిజన గ్రామాలకు రహదారులు కల్పించాలని కోరుతూ ఈరోజు గ్రీవెన్స్ లో కలెక్టర్ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు హెచ్ రామారావు పాల్గొన్నారు

## శ్రీ దుర్గాదేవి అలంకృత అమ్మవారుగా
# దర్శనం ఇవనున్న కనక దుర్గమ్మ



**ఇంద్రకీలాద్రి, లక్ష్మణ్ న్యూస్**

మంగళవారం శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) దసరా మహొత్సవాలలో తొమ్మిదో రోజు శ్రీ కనకదుర్గ అమ్మవారు అష్టమి తిథినాడు శ్రీ దుర్గా దేవిగా భక్తులకు దర్శనం దర్శనం ఇవ్వనున్నారు. లోక కట్టుకుడైన దుర్గమ్మసూర్యుడు అనే రాక్షసుడిని సమహరించి దుర్గతులను పోగొట్టి దుర్గగా వెలుగొందినది. లోగో కంటకుడు దుష్ట రాక్షసుడైన దుర్గమ్మ సురుడిని వధించి దుర్గాదేవిగా కీలాద్రి పై స్వయంగా శ్రీ అమ్మవారు ఆవిర్భవించింది. "దుర్గే దుర్గేతినాశని " అనే వాక్యం భక్తులను శుభాలను కలిగిస్తుంది. శరన్నవరాత్రులలో దుర్గాదేవి ని అర్చించడం వలన దుర్గతులను పోగొట్టి సద్గతులను ప్రసాదిస్తుంది. సమస్త దేవతా స్వరూపిణి విశ్వ పూజిత అయిన శ్రీ దుర్గా అమ్మవారి దర్శనం సకల శ్రేయోదాయకం.

# అమ్మవారిని దర్శించుకున్న
## డీకే శివకుమార్



**ఇంద్రకీలాద్రి,(లక్ష్యం న్యూస్)**

శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి పూజల చేసినకర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దంపతులు.ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువైవున్న దుర్గామాతను దర్శించుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం శుభ ఘడియల్లో ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం, శేష వస్త్రాన్ని స్వీకరించారు. దర్శనం అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో యంత్రాంగం చాలా చక్కని ఏర్పాట్లు చేసిందని ప్రశంసించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో అలరారుతోందని పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీకే శివకుమార్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం అనాసాగం గ్రామంలోనవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు




అనసాగరం అంగన్వాడీ కేంద్రం లో నవరాత్రి ఉత్సవలసందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అందరు కలసి ఎనిమిదవ రోజు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం నందిగామ సూపర్ వైజర్ ఎం కరుణ కుమారి, వీరుల్లపాడు సూపర్ వైజర్ డి ప్రభావతి,విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్ మరియు టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అస్సోసియేటర్ సి.హెచు. భాగ్యలక్ష్మి లు పాల్గొని అంగన్వాడీ టీచర్స్ తో పాటు కోలాటం చేశారు ఈ కారిక్రమం లో నందిగామ సెక్టర్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

## కురుపాం ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గరుగుబిల్లి టిడిపి మండల పార్టీ నూతన అధ్యక్షులు.



**పార్వతిపురం మన్యం జిల్లా : సెప్టెంబర్ 29 : లక్ష్యం న్యూస్**

కురుపాం నియోజకవర్గంలో గరుగుబిల్లి మండలం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన మరడన నారాయణస్వామి ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే లితోయక జగదీశ్వరిని సోమవారం నాడు క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనముగా నియమింపబడిన గరుగుబిల్లి మండల పార్టీ అధ్యక్షులు నారాయణస్వామి ని ఎమ్మెల్యే శాలువ కప్పి సత్కరించారు. మండలంలో ఉన్న వివిధ హొదాలో ఉన్న నాయకులను, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు. కార్యక్రమంలో గరుగుబిల్లి మండల నాయకులు మరడన తవిటి నాయుడు, ముదిలి బాబు విజయంకుశం, కోట సుమన్, పూర్ణచందర్రావు, జగదీష్ తదితరులు ఉన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO